


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 17 డిసెంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 56

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల పంచమి రా.8.48, శ్రవణం ఉ 8.06 వర్జ్యం. ఉ.11.51 నుంచి 1.21 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.3.56 నుంచి 4.40 వరకు

## పాస్ పోర్ట్ సీజ్ చేయాలి



3 లో

● బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు దోచుకు తిన్నారని ఆరోపణ ● అవినీతిని బయటపెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలి ● కేసీఆర్ సహా కుటుంబ సభ్యుల పాస్ పోర్టులను సీజ్ చేయాలని సూచన ● బండి సంజయ్

## కల్తీ ఆహారంలో హైదరాబాద్ నం.1



6 లో

● నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలో వెల్లడి ● 2022లో దేశవ్యాప్తంగా 291 కల్తీ ఆహారం కేసుల నమోదు ● హైదరాబాద్‌లో 246 కల్తీ ఆహారం కేసులు



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎక్కడ?

● నా ఇళ్లు అమ్మి కట్టిస్తానని చెప్పిన కేసీఆర్
● నేటికీ వరద నీటిలోనే జనం ఇళ్లు
● కేసీఆర్ మాట తప్పకుంటే ఈ పరిస్థితి వచ్చేదా
● ప్రగతి భవన్‌లోకి రానివ్వలేదని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారని వివరణ
● బీఆర్ఎస్ వైఖరి మార్చుకోకుంటే ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచుతారని వ్యాఖ్య
● ప్రగతి భవన్ ముందు ఇనుప కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు చేరువ చేశామన్న సీఎం
● తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినవారు ప్రతిపక్షంలో కూర్చున్నారు
● ధర్నా చౌక్ మూసి స్వేచ్ఛ లేకుండా చేశారు
● ఒక ప్రాజెక్టు పూర్తి చేయని కేసీఆర్
● కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజం

తొలి అసెంబ్లీ సమావేశాలలోనే అధికార పక్షం విపక్షం మధ్య వాగ్యుద్ధం జరిగింది. తెలంగాణ అసెంబ్లీలో మాటల తూటాలు పేలాయి. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ వర్సస్ సీఎం రేవంత్, మంత్రుల మధ్య శనివారం డైలాగ్ వార్ సాగింది. గవర్నర్ ప్రసంగం అంతా తప్పుల తడకగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రేవంత్ నామినేటెడ్ సీఎం అని వ్యాఖ్యానించారు. ఎన్నారైలకు ఏమీ తెలియదంటూ రేవంత్ కౌంటర్ ఇచ్చారు. ఎన్నారైలంటే కాంగ్రెస్ సీఎంకు ఎలాంటి అభిప్రాయం ఉందో స్పష్టం అవుతుందని కేటీఆర్ కౌంటర్ చేసారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో డైలాగ్ వార్ కొనసాగింది. ఇంత దారుణమైన ప్రసంగం రాష్ట్ర శాసనసభ చరిత్రలో వినలేదన్నారు. నాడు సోనియా గురించి రేవంత్ చేసిన వ్యాఖ్యలను సభలో కేటీఆర్ ప్రస్తావించారు. కాంగ్రెస్ హయాం గురించి వివరించారు. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో వివరిస్తూ విమర్శలు చేసారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చిందని, వాటికి మార్చి 17 నుంచి అమల్లోకి తేవాల్సి ఉంటుందని గుర్తు చేసారు.



# మాటలు మంటలు

● అసెంబ్లీలో పాలకపక్షం వర్సెస్ విపక్షం ● తూటాల లాంటి మాటలతో వేడెక్కిన సభ

● ముఖ్యమంత్రిని నామినేటెడ్ సీఎం అంటూ నిందించిన కేటీఆర్ ● కేటీఆర్‌ను ఫారినర్ అంటూ పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● కాంగ్రెస్‌కు ధీటుగా బిఆర్ఎస్ ● నేను ఫారినర్ అయితే, మీ అధ్యక్షురాలిది ఏ దేశం అంటూ ప్రశ్నించిన కేటీఆర్ ● ఇరుపార్టీల సభ్యుల మధ్య పరస్పరం విమర్శల పర్వం ● ఎన్నికల హామీలు నెరవేర్చకపోతే నిలదీస్తామంటూ హెచ్చరిక



వివరాలు లోపలి పేజీల్లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# నిరుద్యోగం వల్లే అలజడి

● పార్లమెంట్ దాడి వెనుక అసలు కారణం ● ప్రధాని మోడీ విధానాల వల్లే ఆ ఘటన ● ద్రవ్యోల్బణం మరొక కారణం ● రాహుల్ గాంధీ షాకింగ్ కామెంట్స్

పార్లమెంట్ భవనంలోకి తాజాగా నలుగురు చొరబడి స్మోక్ గ్యాస్‌తో కలకలం సృష్టించారు. ఏకంగా లోక్ సభ గ్యాలరీ నుంచి సభలోకి దూకి బెంచీలపై పరుగులు పెట్టారు. దీనితో దేశవ్యాప్తంగా ఆ దృశ్యాలు చూసిన వారంతా షాక్‌కు గురయ్యారు. అత్యంత పటిష్ఠమైన భద్రత కలిగిన పార్లమెంట్ భవనంలో జరిగిన ఆ చొరబాటు ఘటన తాజా భవనం భద్రతపై సైతం అనుమానాలు రేకెత్తించింది.



6 లో

## వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర దేశం నలుమూలలకూ చేరాలి

● ప్రధాని మోడీ పిలుపు ● అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా చేపట్టిన మోడీ గ్యారెంటీ వెహికల్ ● ఇటీవల ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాల్లో వికసిత్ యాత్ర ● జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని ● లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన మోడీ

అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లబ్ధిదారులతో ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖీ సంభాషించారు. 'మోడీ గ్యారెంటీ వెహికల్" దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో 'వికాస్ సంకల్ప్ యాత్ర'ను మోడీ జెండా ఊపి ప్రారంభించారు.



6 లో

## ఒమన్ సుల్తాన్ హైతమ్‌తో ప్రధాని మోడీ భేటీ

● ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చ ● వాణిజ్యం, పెట్టుబడులపై కూడా సమీక్ష ● వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత బలం



6 లో



6 లో

## మహిళా బిల్లు సెన్సస్ తరువాతే అమలులోకి

● వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ ● మహిళా కోటా బిల్లు కోసం ప్రధాని ఎనలేని కృషి ● నిర్మలా సీతారామన్ వెల్లడి

## అంతా ఇంతే!




మనం అధికారంలో ఉన్నప్పుడు అసలు వాళ్లను పట్టించుకున్నామా

# కాళేశ్వరంపై విచారణ

● టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచన మేరకు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తాం ● నిర్మించిన మూడేళ్లలోనే మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది ● బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం ● శాసనమండలిలో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో లక్ష కోట్లతో నిర్మించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కాళేశ్వరం ఎత్తిపోతలపై విచారణకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచన మేరకు సిట్టింగ్ జడ్జితో విచారణతో జరిపించి, ఇందుకు బాధ్యులు అందరిపై తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ కుంగిపోయింది, అన్నారం పగిలిపోయింది. కళ్ల ముందు సజీవ సాక్ష్యంగా ప్రాజెక్టు కనిపిస్తుందన్నారు. ఇసుక మీద బ్యారేజీలు కట్టే టెక్నాలజీ భూమిపై ఎక్కడ ఉందో అర్థం కావడం లేదంటూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు.



7 లో



## ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల ర్యాలీ ప్రారంభించిన తానేటి వనిత

తాడేపల్లిగూడెం, సూర్య బ్యూరో ప్రతినిధి : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత హాజరయ్యారు. శనివారం స్థానిక బుద్దాల కన్వెన్షన్ హాల్ వద్ద ఆమె జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగు భాషాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలుగు సాహిత్య, కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని హోంమంత్రి తానేటి వనిత గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ కళా వేదిక తెలుగు సాహిత్య అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఆంధ్ర రాష్ట్ర సాహితీ అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి పాల్గొన్నారు. కళావేదిక అధ్వర్యంలోప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్స వాలు - తెలుగు భాష సాంస్కృతిక ప్రదర్శనలు లో భాగంగా వివిధ కళాకారులతో నిర్వహించిన ర్యాలీలో వాణీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తెలుగుతనం ఉట్టిపడేటట్లుగా తెలుగు తల్లి, భరతమాత, రాణి రుద్రమదేవి, మొల్ల, కవిత్రయం నన్నయ, తిక్కన, ఎర్రన వంటి కవుల వేషధారణలతో పాల్గొనడం పట్టణంలోని పలువురి ప్రముఖుల ప్రశంసలు అందుకుంది.

# యువగళం ముగింపు సభకు జనసేనాని దూరం



- మేనిఫెస్టో విడుదల కార్యక్రమానికి హాజరవుతానన్న టిడిపి
- ముందస్తు కార్యక్రమాలున్నందునే గైర్హాజరు
- చంద్రబాబు, బాలకృష్ణ ఇతర పార్టీ ప్రముఖులు
- ముగింపు సభకు ప్రత్యేక రైళ్ల ఏర్పాటు

విశాఖపట్నం ... టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' ముగింపు కార్యక్రమానికి తాను హాజరు కాలేనని జనసేనాని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ మేరకు టీడీపీ నేతలకు సమాచారం ఇచ్చారు. ఈ ఏడాది జనవరి 27న ప్రారంభమైన లోకేశ్ 'యువగళం' పాదయాత్ర ఈ నెల 20తో ముగియనుంది. ఆ రోజు విశాఖలోని భోగాపురం ఎయిర్ పోర్ట్ సమీపంలో యువగళం ముగింపు సభ జరగనుంది. ఈ సభకు రావాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు టీడీపీ ప్రత్యేక ఆహ్వానం పంపింది. అయితే, ఆ రోజు తనకు ముందుగా నిర్ణయించుకున్న వేరే కార్యక్రమాలు ఉన్నాయని, అందుకే కార్యక్రమానికి హాజరు కాలేనని తెలిపారు. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల కార్యక్రమానికి తప్పకుండా వస్తానని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ నిర్వహించే పెద్ద సభలకు పవన్ హాజరవుతారని తెలుస్తోంది.

**భారీ ఏర్పాట్లు.. ప్రత్యేక రైళ్లు**

మరోవైపు, లోకేశ్ యువగళం ముగింపు సభకు టీడీపీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరానున్నారు. దాదాపు, 5 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలో 7 ప్రత్యేక రైళ్లు కూడా ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ సభకు తొలుత టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ హాజరవుతారని అంతా భావించారు. అయితే, వేరే కార్యక్రమాల కారణంగా తాను హాజరు కాలేనని పవన్ చెప్పారు. దీంతో చంద్రబాబు, బాలకృష్ణ ఇతర పార్టీ ప్రముఖులు ముగింపు సభకు హాజరు కానున్నారు.

**కొనసాగుతోన్న పాదయాత్ర**

అటు, నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 224వ రోజు (శనివారం) ఉమ్మడి విశాఖ జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఇందులో భాగంగా లోకేశ్, అరబుపాలెం బీసీ నాయకులు, అనకాపల్లి బెల్లం తయారీదారులు, గంగాదేవిపేటలో రైతులతో సమావేశమయ్యారు. జగన్ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టాక బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.75,760 కోట్లు దారి మళ్లించారని ఆరోపించారు.

వైసీపీ హయాంలో బీసీలపై 26 వేల అక్రమ కేసులు బనాయించారని, తాము అధికారంలోకి వచ్చాక బీసీలకు రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ హయాంలో బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని, చంద్రబాబు హయాంలో 34 శాతానికి పెంచారని గుర్తు చేశారు. 'రాష్ట్రంలో ప్రభుత్వ పెద్దల అండతోనే గంజాయి సాగవుతోంది. టీడీపీ - జనసేన అధికారంలోకి రాగానే నల్లబెల్లంపై ఆంక్షలు తొలగిస్తాం. చెరకు రైతులను ఆదుకుంటాం.

సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెడతాం.' అని వివరించారు. అనంతరం మునగపాకలో అంగన్వాడీల శిబిరానికి వెళ్లిన లోకేశ్ వారి ఆందోళనకు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలను ప్రభుత్వం బెదిరిస్తోందని, వారికి ఇచ్చిన హామీలను సీఎం జగన్ గాలికొదిలేశారని మండిపడ్డారు. అంగన్వాడీల న్యాయ పోరాటానికి టీడీపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## ఏపీలో ఓటు కోసం వెంపర్లాట

తాడేపల్లి: తెలంగాణలో ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే, ఏపీలో ఎన్నికల సందడి మొదలైనట్లు కనిపిస్తోంది. యువతతో పాటు నేతలు సైతం తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో సినీ నటుడు, జనసేన నేత నాగేంద్ర బాబు ఏపీలో కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో కొత్త ఓటు కోసం ఫారం-6తో దరఖాస్తు చేసుకున్నారు నాగబాబు. జనసేన నేత నాగబాబు తెలంగాణలో ఓటు రద్దుకు దరఖాస్తు చేసుకున్నట్లు ప్రచారం జరుగు తోంది. అనంతరం ఏపీలో కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. వడ్డేశ్వరం గ్రామ సచివాలయంలో కొత్త ఓటు కొరకు ఫారం6 తో దరఖాస్తు చేశారు. దాంతో బూత్ లెవల్ ఆఫీసర్ పక్కన ఇంటి వారికి సమాచారం అందించారు. ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న నాగబాబును తమ వద్ద హాజరు కావాలని బీఎల్వో తెలిపారు. తెలంగాణ ఎన్నికల్లో నాగబాబు ఫ్యామిలీ ఓటు హక్కు వినియోగించుకుందని, ఇప్పుడు ఏపీలో కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోవడం ఏంటని వైసీపీ ప్రశ్నిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గంలో నాగబాబు కుటుంబం ఓటు వేసిందని.. పోలింగ్ బూత్ 168లో కొణిదెల నాగబాబు (సీరియల్ నెంబర్-323), కొణిదెల పద్మజ (సీరియల్‌నెంబర్-324), వరుణ్ తేజ్ (సీరియల్ నెంబర్ -325) ఓటు హక్కు వినియోగించుకున్నారని వైసీపీ ఆరోపించింది. కాగా, తెలంగాణలో ఓటు ఉండగా, ఇప్పుడు ఏపీలో కొత్త ఓటుకు దరఖాస్తు చేసుకోవడం ఏంటని మండిపడుతున్నారు. పైగా తెలంగాణ ఎన్నికల్లో నాగేంద్రరావుగా ఓటు వేసిన జనసేన నేత ఏపీలో నాగేంద్రబాబుగా మంగళగిరి నియోజకవర్గం వడ్డేశ్వరంలో కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారని కొన్ని ఆధారాలను ఆ పార్టీ పోస్ట్ చేసింది. నీతులు పక్క వాళ్లకు చెప్పడమేనా, మీరు ఏం పాటించడం లేదా అని వైసీపీ నేత సజ్జల భార్గవ్ రెడ్డి సోషల్ మీడియాలో ప్రశ్నించారు.

## యువగళం సభకు పవన్ రావట్లేదు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలోని భోగాపురం మండలం పోలిపల్లి సమీపంలోని భూమాత లేఅవుట్‌లో ఈ నెల 20వ తేదీన నిర్వహించే యువగళం పాదయాత్ర ముగింపు సభకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రావడం లేదని ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 20వ తేదీన పోలిపల్లి గ్రామంలో యువగళం పాదయాత్ర ముగింపు సభ జరుగుతుంది. ఆ సభకి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు. నారా లోకేష్ పాల్గొంటారు. ఈ సభకి రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల మంది కార్యకర్తలు హాజరు కానున్నారు. ఈ సభకి 16 కమిటీలు ఏర్పాటు చేశాం. ఈ సభకి 6 లక్షలు మందికి పైగా హాజరవుతారని అంచనా వేస్తున్నాం. వైసీపీ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. వైసీపీలోని అనేకమంది టీడీపీ పార్టీలో చేరడానికి రెడీ అవుతున్నారు. ఇది యువగళంలో భాగంగానే జరుగుతుంది. ఈ మధ్య చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో మ్యానిఫెస్టో సిద్ధం కాకపోవడంతో ఈ సభకి పవన్ కళ్యాణ్ హాజరు కావడం లేదు. త్వరలో పూర్తి మ్యానిఫెస్టో సిద్ధమైన తర్వాత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహిస్తాం. జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు.

## జగన్ పాలనలో చంద్రబాబులా గ్రాఫిక్స్ ఉండవు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్ పాలనలో చంద్రబాబులా గ్రాఫిక్స్ ఉండవని, చెప్పాడంటే చేస్తాడని, రూ.85 కోట్లతో పలాసలో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్,200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు,వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యాలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తూ రూ. 700 కోట్ల తో నిర్మించిన వైయస్సార్ సుజలధార ప్రాజెక్టును కంచిలి మండలం మార్కాపురంలో సీఎం జగన్ ప్రారంభించి వాస్తవ రూపంలోకి తీసుకోస్తే, గత చంద్రబాబునాయుడు పాలన అన్ని విషయాలలో గ్రాఫిక్స్ కే పరిమితం అయిందన్నారు..ఆరోగ్యశ్రీ చికిత్స వ్యయ పరిమితిని రూ.25 లక్షలకు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం : ప్రజారోగ్య పరిరక్షణలో మరో విప్లవాత్మక నిర్ణయానికి రాష్ట్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ లభించిందని చెప్పారు. పేద కుటుంబాలకు పునర్జన్మ ప్రసాదిస్తున్న అపర సంజీవిని వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితి ఏకంగా రూ. 25 లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు.. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతోపాటు, ప్రైవేట్ ఆసుపత్రిలోనూ అధునాతన వైద్య సేవలు పొందేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బలోపేతం చేయడం రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని విజయసాయిరెడ్డి అన్నారు.

# సత్ఫలితాలు ఇస్తున్న కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్




గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా 2022లో క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల విభాగంతో పాటు దిశ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా ఎస్పీలు, డిఐజిలు, ఐజి లు, అడిషనల్ డిజి లను గుర్తించి వారు అందించిన సేవల అర్హత అదరంగా 65 మందికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డులను మెడల్స్ ను ఈ రోజు మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ప్రధానం చేయడం జరిగింది. 15 మంది ఎస్పీలు గోల్డ్ మెడల్, 56 మంది కానిస్టేబుల్ నుండి ఐపిఎస్ లు సిల్వర్ మేడల్స్, 05 మంది డిఎస్పీలు,ఏఎస్ఐ లు బ్రోంజ్ మేడల్స్ ను డిజిపి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.


సత్ఫలితాలు ఇస్తున్న కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్: కన్విక్షన్ బేస్ పోలింగ్ విధానాన్ని గత సంవత్సరం(2022) జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈ విధానం ద్వారా ప్రతి ఒక్క యూనిట్ అధికారి సిపి/ఎస్పీ తమ పరిధిలోని అత్యంత ముఖ్యమైన ఐదు/ఆరు కేసులు తమ పర్యవేక్షణలో ప్రతిరోజు షెడ్యూల్ మేరకు కోర్టులో జరుగుతున్న కేసు ట్రైల్ పురోగతిపై సమీక్ష నిర్వహించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా ఈ సంవత్సరం తీవ్రమైన నేరాల నమోదు శాతంలో గణనీయంగా అదుపు చేయడం జరిగింది. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని గత సంవత్సరం(2022) నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈ విధానం ద్వారా నేరాల తీవ్రత ఆధారంగా గత సంవత్సరంలో గుర్తించిన 165 కేసుల్లో న్యాయస్థానాలలో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి 100% శాతం నిందితులకు శిక్షలు విధించిన కోర్టులు. అదేవిధంగా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలైన అవినీతి నిరోధక శాఖ, సిఐడి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఇంటలిజెన్స్, ఏపిఎస్పి బెటాలియన్స్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో(ఎస్ఈబి) విభాగాలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది వివరాలను సేకరించడం జరుగుతుంది. త్వరలోనే వారికి కూడా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డులను అందించడం జరుగుతుంది. క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రోత్సాహకరంగా ఉండేందుకే ఈ అవార్డులను అందించడం జరుగుతుంది. వారు చేస్తున్న సేవలను గుర్తించి ఈ మెడల్స్ అందించడం ద్వారా మరింత ఉత్సాహంతో వారు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహద పడుతుంది.

## జనసేనతో మేం పొత్తులోనే ఉన్నాం



ఏలూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేనతో తమ పొత్తు ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. తమతో తెగదెంపులు చేసుకుంటున్నట్లు జనసేన ఎక్కడా చెప్పలేదన్నారు. పొత్తులు బీజేపీ కేంద్ర నాయకత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో ఆమె పర్యటించారు. అనంతరం దండమూడిలో జిల్లా కార్యకర్త సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజధాని అమరావతికి కేంద్రం నిధులు ఇచ్చింది. పార్లమెంటు సాక్షిగా అమరావతే ఏపీ రాజధాని అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రాజెక్టుల నిర్మాణం వేగంగా సాగుతోంది. త్వరలో పోలవరం ప్రాజెక్టున సందర్శిస్తాను. పోలవరం నిర్మాణానికి ప్రతి పైసా కేంద్రమే భరిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండేలా పార్టీని సన్నద్ధం చేస్తున్నాం. దొంగ ఓట్లపై మేము కూడా పోరాడుతున్నాం. నకిలీ ఐడీలు సృష్టించి ఓట్లు నమోదు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లాం. ఏలూరు జిల్లాకే పీఎం ఆవాస యోజన కింద లక్ష ఇళ్లు కేటాయించాం. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇళ్లు నిర్మించిందో శ్వేతపత్రం ఇవ్వాలి. రాష్ట్రంలో విధ్వంసక పాలన చూస్తున్నాం. ఆడుదాం ఆంధ్రా కాదు. వైసీపీ నేతలు ఆంధ్రతో ఆడుకుంటున్నారు. ప్రతి పైసా తమ జేబుల్లోకి వెళ్లాలనేది వైసీపీ ఆలోచన. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాని పరిస్థితి.. అడిగితే కేసులు, వేధింపులు. తుపాను కారణంగా పొగాకు పంటలు బాగా దెబ్బతిన్నాయి. స్వయం ఉపాధి రుణాలను సైతం దారి మళ్లించారు. రాష్ట్రంలో బీసీ డిక్లరేషన్‌కు చట్టబద్ధత లేదు. రాష్ట్రానికి ఏ విధంగానూ న్యాయం చేయని వైసీపీ ఏపీకి అవసరమా? అని పురందేశ్వరి ప్రశ్నించారు.

# బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారు



- బీసీలపై 26 వేల అక్రమ కేసులు పెట్టారు
- అధికారంలోకి వచ్చాక బీసీలకు రక్షణ చట్టం తెస్తాం
- అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను జగన్ గాలికొదిలేశారు
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యాదర్శి నారా లోకేశ్
- 3100 కి.మీ. మైలురాయికి చేరుకున్న యువగళం
- చోడవరం-అనకాపల్లి మధ్య రైల్వే బ్రిడ్జి పూర్తిచేస్తామని హామీ
- అనకాపల్లి నుంచి టిడిపిలోకి భారీగా వలసలు
- లోకేష్‌ను కలిసిన అనకాపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

ఎలమంచిలి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రిగా జగన్ అధికారంలోకి వచ్చాక బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. ఉమ్మడి విశాఖ జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో 224వ రోజు యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. పాదయాత్రలో భాగంగా అరబుపాలెంలో బీసీల నాయకులు, అనకాపల్లిలోని బెల్లం తయారీదారులు, గంగాదేవిపేటలో రైతులతో లోకేశ్ సమావేశమయ్యారు.

**బీసీలపై 26 వేల అక్రమ కేసులు పెట్టారు :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలపై జగన్ ప్రభుత్వం 26 వేల అక్రమ కేసులు పెట్టింది. మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు రక్షణ చట్టం తెస్తాం. ప్రభుత్వ పెద్దల అండతోనే రాష్ట్రంలో గంజాయి సాగు జోరుగా సాగుతోంది. తెదేపా-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే నల్ల బెల్లంపై ఆంక్షలు తొలగిస్తాం. చెరకు రైతులకు ప్రభుత్వం తరఫున సహకారం అందించి ఆదుకుంటాం. వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షభంలో కూరుకుపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ కాల్వల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారు. అధికారంలోకి రాగానే శారద కాల్వ పూడిక తీయిస్తాం. కాల్వలో నీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**మంత్రుల వ్యాఖ్యలు దుర్మార్గం :** మునగపాకలో అంగన్వాడీల శిబిరానికి వెళ్లిన లోకేశ్ అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బెదిరింపు వ్యాఖ్యలు జగన్ నియంతృత్వ పోకడలకు నిదర్శనం. వాలంటీర్లతో నడిపించుకుంటామని మంత్రులు చెప్పడం దుర్మార్గం. అంగన్వాడీలకు జగన్ ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. అంగన్వాడీల న్యాయ పోరాటానికి తెదేపా అండగా ఉంటుందని లోకేశ్ భరోసా ఇచ్చారు.

**3100 కి.మీ. మైలురాయికి చేరుకున్న యువగళం :** జనగళమే యువగళమై మహా ప్రభంజనంలా సాగుతున్న యువగళం పాదయాత్ర అనకాపల్లి పట్టణం గౌరీ గ్రంథాలయం వద్ద 3100 కి.మీ.ల మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చాక చోడవరం-అనకాపల్లి మధ్య రైల్వే బ్రిడ్జిని పూర్తిచేస్తామని హామీ ఇస్తూ శిలా ఫలకాన్ని ఆవిష్కరించాను. దీనివల్ల అనకాపల్లి, పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభిస్తుందని నారా లోకేష్ పేర్కొన్నారు.

**అనకాపల్లి నుంచి టిడిపిలోకి భారీగా వలసలు :** యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనకాపల్లి నియోజకవర్గంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన వైసీపీ ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లు ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. జీవీఎంసీ 82వ వార్డులో నారా లోకేష్ యువగళం క్యాంప్ సైట్ లో గొలగం ఎంపీటీసీ, సర్పంచ్ చంద్రశేఖర్, అక్కిరెడ్డి వెంకటరమణ, పాడేరు నియోజకవర్గం లగిసపల్లికి సర్పంచ్ పార్వతమ్మ శనివారం టీడీపీలో చేరారు. వీరితో పాటు అనకాపల్లికి చెందిన పలువురు వార్డు మెంబర్లు, మిల్క్ సొసైటీ సభ్యులు కూడా టీడీపీలో చేరారు. వీరందరికీ నారా లోకేష్ టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, సర్పంచులను ఉత్సవ విగ్రహంలా ప్రభుత్వం మార్చిందని సర్పంచులు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ పంచాయతీలకు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని, పంచాయతీల నిధులు గ్రామాలాభివృద్ధికే ఖర్చు చేస్తామన్నారు. ఇప్పటికీ వెయ్యికోట్లకు పైగా పంచాయతీల ఖాతాల నుండి విద్యుత్ బకాయిల పేరుతో లాక్కున్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఖాతాల్లో ఉన్న మరో రూ.250 కోట్లు కూడా లాగేసుకునేందుకు ప్రయత్నిస్తోందన్నారు. మీ నియోజకవర్గాల్లో టీడీపీని అధికమెజారిటీతో గెలిపించాలని లోకేష్ కోరారు.

**లోకేష్ ను కలిసిన అనకాపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు :** అనకాపల్లి ముప్పన సిల్కు వద్ద అనకాపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ సంక్షేమ సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మేమంతా మధ్యతరగతి వ్యాపారస్తులం. లీగల్ మెట్రాలజీ, ఫుడ్ లైసెన్స్, జీఎస్టీ లైసెన్స్, లేబర్ లైసెన్స్, పెస్టిసైడ్స్ లైసెన్స్, ప్రొఫెషనల్ ట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్, మున్సిపల్ ట్యాక్స్, మున్సిపల్ ఆశీలు కడుతున్నాం. కిరాణా, ఫ్యాన్సీ, బంగారం, చెప్పులు, వస్త్రాలు వ్యాపారాలు చేసే వాళ్లంతా ఈ ఆశీలు కడుతున్నాం. మా నుండి రాష్ట్ర ఖజానాకు పెద్దమొత్తంలో డబ్బులు సమకూరుతున్నాయి. మా వ్యాపారాల ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నాం. ప్రభుత్వం మాకు ఎలాంటి సహాయ,సహకారాలు అందించకపోగా మమ్మల్ని వేధిస్తోంది. సింగిల్ విండో విధానంలో మొత్తం లైసెన్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. మాకు ఆరోగ్య బీమా, ఆరోగ్యశ్రీ వర్తింపజేసి ఆరోగ్య భద్రత కల్పించాలి. ట్యాక్స్ కట్టేవారికి ప్రత్యేకమైన కార్డులిచ్చి కార్డు ఉన్నవారికి రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ స్పందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జె-ట్యాక్స్ విధానాల కారణంగా రాష్ట్రంలో అన్నిరకాల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వివిధ పన్నులు చెల్లిస్తూ రాష్ట్రాభివృద్ధికి సహకరించే వ్యాపారులను ప్రభుత్వం వేధించడం దారుణం. టిడిపి అధికారంలోకి వచ్చాక సింగిల్ విండో విధానం ద్వారా లైసెన్సులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. వ్యాపారులపై ఎటువంటి వేధింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ కార్యకలాపాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటాం. వ్యాపారులకు తక్కువ ప్రీమియంపై ఆరోగ్య బీమా అమలుచేసేలా చర్యలు తీసుకుంటాం. వ్యాపార సంస్థల్లో పనిచేసే కార్మికులకు నిబంధనలకు లోబడి ఆరోగ్యశ్రీ అమలుచేస్తామని హామీ ఇచ్చారు.

## స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల జీతాలు సకాలంలో చెల్లించాలి




విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాలకు గత కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహరావు పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించాలని మంగళవారం నాడు రాజ్యసభలో కోరారు. ప్లాంట్ ఉద్యోగుల, వర్కర్ల పెన్షనర్ల జీతాలు సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయాన్ని ఆపివేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ జీవీఎల్ నరసింహారావు ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబు వ్యక్తిత్వం ఏమిటో ఈ పుస్తకం చెబుతుంది

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు ఎప్పుడూ విజన్‌తోనే పని చేస్తారని ఎంపీ రఘురామకృష్ణరాజు అన్నారు. పెద్ది రామారావు రచించిన డీకోడింగ్ ద లీడర్ పుస్తకావిష్కరణ కార్యక్రమం శనివారం సాయంత్రం హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగింది. ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ చంద్రబాబు వ్యక్తిత్వం ఏమిటో ఈ పుస్తకం చెబుతుందన్నారు. హైదరాబాద్ ప్రగతిని చూసి చంద్రబాబుకు దండం పెట్టా. సైబరాబాద్‌ను చూస్తే ఆయన పడిన కష్టం తెలుస్తుంది. తెదేపా పాలనలో నరేగా కింద రికార్డు స్థాయిలో రోడ్లు వేశారు. మళ్లీ చంద్రబాబు వస్తేనే ఏపీ ప్రజల కష్టాలు తీరతాయి. మళ్లీ చంద్రబాబు వచ్చి గోదావరి జిల్లాలను కలిపే వంతెన పూర్తి చేయాలని కోరారు.



## నాడు కాంగ్రెస్ నుంచి పీజేఆర్ తప్ప ఎవరూ మాట్లాడలేదు : సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు కౌంటర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కృష్ణా జల్లాల్లో తెలంగాణ వాటాపై పోరాడింది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో వ్యాఖ్యానించగా, ఆ మాటలకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. శనివారం సభలో హరీశ్ రావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సభను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాడు పోతిరెడ్డి ప్రాజెక్టును ఆపాలని బీఆర్ఎస్ (నాటి టీఆర్ఎస్) నేతలుగా తాము కోరామని, ఆ రోజు తాము 6 కారణాలతో రాజీనామా చేశామని తెలిపారు. అప్పుడు మంత్రులుగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఎవరూ మాట్లాడలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ నుంచి ఒక్క పీజేఆర్ తప్ప ఎవరూ పోతిరెడ్డిపై మాట్లాడలేదని తెలిపారు. ఆ రోజు మేం గెలిచి కాంగ్రెస్ పార్టీకి భిక్ష పెట్టామన్నారు. తమతో పొత్తు వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. నదీ జాలాలపై సీఎం చేసిన వ్యాఖ్యల రికార్డులను సరి చేయాలన్నారు. అప్పుడు 14 నెలలకే తాము వైఎస్ కేబినెట్ నుంచి బయటకు వచ్చామని గుర్తు చేశారు. పోతిరెడ్డిపాడు, పులిచింతల, 610 జీఓ, బూటకవు ఎన్‌కౌంటర్‌లకు నిరసనగానే తాము కేబినెట్ నుంచి బయటకు వచ్చామన్నారు. నాడు మంత్రులుగా ఉన్న వారు పదవుల కోసం పెదవులు మూసుకున్నారు అంటూ విమర్శించారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రజల తీర్పుతో అయినా బీఆర్ఎస్ వాస్తవాలను గ్రహించాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలోనే ఇళ్లు, భూములు వచ్చాయని, అధికారంలో లేనప్పుడు.. ఇప్పుడూ అదే చెబుతున్నామన్నారు. ఆనాడు మీరు ఎన్ని సీట్లలో నిలబడ్డారు? ఎన్ని గెలిచారు? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వల్ల తాము గెలిచామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. శ్రీధర్‌బాబు తనను కెలికారని... కిరణ్ కుమార్ రెడ్డి ఒక్క రూపాయి ఇవ్వనుపో అన్న రోజున వీరెవరూ మాట్లాడలేదని మండిపడ్డారు

# మాటల మంటలు

● అసెంబ్లీలో పాలకపక్షం వర్సెస్ విపక్షం ● తూటాల లాంటి మాటలతో వేడెక్కిన సభ

● ముఖ్యమంత్రిని నామినేటెడ్ సీఎం అంటూ నిందించిన కేటీఆర్ ● కేటీఆర్‌ను ఫారినర్ అంటూ పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● కాంగ్రెస్‌కు ధీటుగా బిఆర్ఎస్ ● నేను ఫారినర్ అయితే, మీ అధ్యక్షురాలిది ఏ దేశం అంటూ ప్రశ్నించిన కేటీఆర్ ● ఇరుపార్టీల సభ్యుల మధ్య పరస్పరం విమర్శల పర్వం ● ఎన్నికల హామీలు నెరవేర్చకపోతే నిలదీస్తామంటూ హెచ్చరిక





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తొలి అసెంబ్లీ సమావేశాలలోనే అధికార పక్షం విపక్షం మధ్య వాగ్యుద్ధం జరిగింది. తెలంగాణ అసెంబ్లీలో మాటల తూటాలు పేలాయి. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ వర్సస్ సీఎం రేవంత్, మంత్రుల మధ్య శనివారం డైలాగ్ వార్ సాగింది. గవర్నర్ ప్రసంగం అంతా తప్పుల తడకగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రేవంత్ నామినేటెడ్ సీఎం అని వ్యాఖ్యానించారు. ఎన్నారైలకు ఏమీ తెలియదంటూ రేవంత్ కౌంటర్ ఇచ్చారు. ఎన్నారైలంటే కాంగ్రెస్ సీఎంకు ఎలాంటి అభిప్రాయం ఉందో స్పష్టం అవుతుందని కేటీఆర్ కౌంటర్ చేసారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ లో డైలాగ్ వార్ కొనసాగింది. ఇంత దారుణమైన ప్రసంగం రాష్ట్ర శాసనసభ చరిత్రలో వినలేదన్నారు. నాడు సోనియా గురించి రేవంత్ చేసిన వ్యాఖ్యలను సభలో కేటీఆర్ ప్రస్తావించారు. కాంగ్రెస్ హయాం గురించి వివరించారు. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో వివరిస్తూ విమర్శలు చేసారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చిందని,వాటికి మార్చి 17 నుంచి అమల్లోకి తేవాల్సి ఉంటుందని గుర్తు చేసారు. హామీలు అమలు చేస్తే పూర్తిగా సహకరిస్తామని, లేకుంటే నిలదీస్తామని చెప్పుకొచ్చారు. ఈ సమయంలోనే సీఎం రేవంత్ జోక్యం చేసుకున్నారు. కొంతమంది ఎన్ఆర్ఐలకు ప్రజాస్వామ్యం గురించి చెప్పినా అర్థం కాదన్నారు. అచ్చోసిన ఆంబోతులా పోడియంకు వస్తాం అంటే సరికాదన్నారు. చీమలు పెట్టిన వుట్టలో జొర్రినట్టు కేటీఆర్ మేనేజ్మెంట్ కోటాలో వచ్చారని వ్యాఖ్యలు చేశారు. కేకే మహేందర్ రెడ్డికి అన్యాయం చేశారన్నారు.కేసీఆర్ కు కాంగ్రెస్ ఇచ్చిన అవకాశాల గురించి రేవంత్ వివరించారు. దీనికి హరీష్ స్పందించారు. నాడు తమ కారణంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. తెలంగాణ కామన్ మినిమం అజెండాలో చేర్చిన తరువాతనే కేసీఆర్ కేంద్ర మంత్రి పదవి తీసుకున్నారని గుర్తు చేసారు. తాము నాడు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చే సమయంలో చెప్పిన ఆరు కారణాలను హరీష్ వివరించారు. ఇదే సమయంలో మంత్రులు జోక్యం చేసుకొని గత పదేళ్ల కాలంలో జరిగినవి మాట్లాడాలని సూచించారు. తిరిగి మాట్లాడిన కేటీఆర్ తెలంగాణను తెచ్చిన వ్యక్తిని ఏకవచనంతో సీఎం మాట్లాడారని, ఈ పదేళ్లలో మా ప్రాణం పణంగా పెట్టి పని చేశామన్నారు కేటీఆర్. మా పదేళ్ల పాలనలో పాలమూరులో వలసలు బంద్ అయ్యాయని గుర్తు చేశారు. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. ఎన్నారైలకు టిక్కెట్ అమ్ముకున్నది ఎవరో చెప్పాలని ప్రశ్నించారాయన. తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న సీఎం కాదని, ఢిల్లీ నామినేట్ చేసిన సీఎం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను ఎన్నారై అని సీఎం రేవంత్ కామెంట్ చేశారని,పార్టీ అధ్యక్షురాలిని విదేశాల నుంచి తెచ్చుకున్నది ఏ పార్టీయో చెప్పాలని నిలదీశారు. మొదటి క్యాబినెట్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామన్నారు.ఇప్పటివరకూ ఆ దిశగా ప్రయత్నాలు జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో తీసుకొచ్చిన సంస్కరణలు,ఫలితాల గురించి కేటీఆర్ వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలోని ప్రతి హామిని నిలబెట్టుకోవాలని,కచ్చితంగా ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరాలని చెప్పారు. అధికార పక్షం, ప్రధాన ప్రతిపక్షం మధ్య మాటల తూటాలు పేలుతుండడంతో ఒక దశలో సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది ఇరువైపుల నుంచి వస్తున్న ఆగ్రహాన్ని నియంత్రించడానికి స్పీకర్ ఇబ్బందిగా ఫీలయ్యారు. రేవంత్ రెడ్డికి మంత్రులు బాసటగా నిలిచారు. కేటీఆర్ కు మాజీ మంత్రి హరీష్ రావు తదితరులు అండగా నిలిచారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొంటాం అనే సంకేతాలను ఈ సభలో ప్రతిపక్షం ఇవ్వడం విశేషం. పార్టీల స్థాయిని దాటి వ్యక్తిగత విమర్శలకు దిగడంతో సభ ఒక్కసారిగా వేడెక్కింది. సమీప భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను చెప్పకనే చెప్పింది. అధికారపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తే సహకరించడానికి ప్రతిపక్ష పార్టీగా భారత రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధంగా ఉన్నారని కల్వకుంట్ల తారక రామారావు చెప్పారు. ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తే, ఎన్నికల హామీలను ఉల్లంఘిస్తే ప్రజల ముందు దోషిగా నిలబెడతామని హెచ్చరించారు.

## పాస్ పోర్ట్ సీజ్ చేయాలి: బండి సంజయ్

● బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు దోచుకు తిన్నారని ఆరోపణ ● అవినీతిని బయటపెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్ ● కేసీఆర్ సహా కుటుంబ సభ్యుల పాస్ పోర్టులను సీజ్ చేయాలని సూచన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నాయకుల పాస్పోర్టులను జప్తు చేయాలని.. లేదంటే వారు దేశం విడిచి వెళ్లిపోయే ప్రమాదం ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారని మండిపడ్డారు. వాళ్ల అవినీతిని త్వరగా బయటపెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించారు. అంతకంటే ముందే వాళ్ల పాస్ పోర్టులను రేవంత్ ప్రభుత్వం సీజ్ చేయాలని సూచించారు. లేదంటే విదేశాలకు పారిపోయే అకాశముందని హెచ్చరించారు. అలాగే ఈ అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎంగా ఉండగా సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారని ఆరోపించారు. వాళ్ల పాస్ పోర్టును కూడా స్వాధీనం చేయాలని, కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు వేచి చూడాలన్నారు.

## సిగ్గు పడేలా గవర్నర్ ప్రసంగం

● ప్రసంగం మొత్తం అభూత కల్పనలు, అవాస్తవాలే ● అలిశెట్టి ప్రభాకర్ కవితను కోట్ చేసిన మాజీ మంత్రి ● గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో మండిపడ్డ కేటీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ శాసన సభ సమావేశాలను ప్రారంభిస్తూ గవర్నర్ తమిళిసై చేసిన ప్రసంగం మొత్తం అభూత కల్పనలు, అవాస్తవాలేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఓ సభ్యుడిగా గవర్నర్ ప్రసంగం విని సిగ్గుపడ్డానని చెప్పారు. ఇలాంటి ప్రసంగం రాష్ట్ర శాసన సభ చరిత్రలోనే విని ఉండమని అన్నారు. వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్టు చేయాల్సిన దారుణాలన్నీచేసి కేవలం పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేయించారని కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ మండిపడ్డారు. గవర్నర్ గారి దారుణమైన ప్రసంగం విన్నాక కాంగ్రెస్ పాలనలో రాబోయే రాష్ట్ర భవిష్యత్తు ఎలా ఉండబోతోందో స్పష్టంగా తెలిసిపోయిందని చెప్పారు. శాసన సభలో ప్రధాన ప్రతిపక్షంగా వాస్తవాలను ప్రజల ముందు పెట్టాల్సిన బాధ్యత తమకు ఉందని, తప్పకుండా నిజాలను బయటపెడతామని కేటీఆర్ చెప్పారు. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన కవి అలిశెట్టి ప్రభాకర్ రాసిన కవితను ఆయన కోట్ చేశారు. ఒక నక్క ప్రమాణ స్వీకారం చేసిందట ఇంకెవరినీ మోసం చేయనని, ఓ పులి పశ్చాత్తాపం ప్రకటించిందట తోటి జంతువులను సంహరించినందుకు.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు కూడా ఇలాగే ఉందని, గవర్నర్ ప్రసంగం కూడా అలాగే అనిపించిందని కేటీఆర్ ఆరోపించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని, తెలంగాణకు ఎన్నటికీ స్వపక్షమే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నటికైనా విపక్షమేనని కేటీఆర్ పేర్కొన్నారు

# పదేళ్ల రాజ్యం- ప్రగతి పూజ్యం

● గురువింద రీతి- బిఆర్ఎస్ నీతి ● ప్రజలు ఛీ కొట్టినా మార్పేది ● అసెంబ్లీలో గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డ సిఎం రేవంత్ రెడ్డి

● ఈసారి ప్రతిపక్షంలో కూడా వుండనివ్వరు
● అసెంబ్లీలో కూడా ఆ నలుగురేనా
● అమరవీరులను పట్టించుకున్నారా
● డిప్యూటీ సీఎంలు, మంత్రులు ఏమయ్యారు
● ధర్నా చౌక్ మూసివేతతో స్వేచ్ఛ లేకుండా చేశారు
● ఒక ప్రాజెక్టు పూర్తి చేయని కేసీఆర్
● వచ్చే ఎన్నికల నాటికి పుట్టగతులు ఉండవని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పదేళ్ల పరిపాలనలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అరాచకాలు సృష్టించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందువల్లనే ఎన్నికల్లో ఆ పార్టీని సాధనంపారని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ప్రగతి భవన్లోకి ఎవరికీ అనుమతి ఇవ్వలేదని, కానీ ప్రగతి భవన్ ముందున్న ఇనుప కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు ప్రవేశం కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని రేవంత్ రెడ్డి వెల్లడించారు. పేద రైతులకు క్వింటాల్కు రూ.1960 ఇవ్వలేదు కానీ, కేసీఆర్ ఫాంహౌస్లో పండిన పంటకు రూ.4250 ఇచ్చారని, దానిపై విచారణకు సిద్ధమని సీఎం స్పష్టం చేశారు.బీఆర్ఎస్లో డిప్యూటీ సీఎంలుగా , మంత్రులుగా పనిచేసిన వారు ఏమయ్యారని లో రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో శనివారం చర్చ సందర్భంలో ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా బీఆర్ఎస్లో మార్పు రాలేదని దుయ్యబట్టారు. ఒక హోంగార్డు హోంమంత్రిని వెనక్కి తిప్పి పంపించిన చరిత్ర మీదని సీఎం అన్నారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని,ఇప్పుడైనా శాసనసభలో ఇతరులకు అవకాశం ఇస్తారనుకున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. కానీ ఇప్పుడు కూడా ఒక కుటుంబ సభ్యులే మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మా పార్టీ, మా ఇష్టం అనేది ప్రజాస్వామ్యంలో ఎక్కువ కాలం చెల్లదని సీఎం పేర్కొన్నారు. ఈ సారి ప్రతిపక్షంలోకి కాదు, బయటకు పంపిస్తారని ముఖ్యమంత్రి జోస్యం చెప్పారు. ప్రగతి భవన్కు ప్రవేశం లేదని ఈటల ఆవేదన వ్యక్తం చేశారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రజలు ఇచ్చిన విలక్షణ తీర్పు, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పని ఆయన పేర్కొన్నారు. గడీలు బద్దలు కొట్టి ప్రజావాణికి జనం క్యూ కడుతుంటే బీఆర్ఎస్ నేతలు భరించలేకపోతున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినవారు అక్కడ కూర్చొన్నారని ఆయన వ్యాఖ్యానించారు. మాది ప్రజా ప్రభుత్వమని, ప్రజల తీర్పును గౌరవించాలన్న ఆలోచన విపక్షానికి లేదని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్కు ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చలో బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రగతి భవన్లోకి ఎవరికీ అనుమతి ఇవ్వలేదని, కానీ ప్రగతి భవన్ ముందున్న ఇనుప కంచెలు బద్ధలు కొట్టి ప్రజలకు ప్రవేశం కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో రెండు నెరవేర్చామని ఆయన పేర్కొన్నారు. ప్రగతి భవన్ ముందు గద్దర్ గంటల తరబడి నిరీక్షించినా లోనికి అనుమతించలేదని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. పదేళ్లలో ఒక్క అమరవీరుడి కుటుంబాన్నైనా ప్రగతి భవన్లోకి రానిచ్చారా అని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే ప్రజలకిచ్చిన మిగిలిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు. పార్టీ ఫిరాయించినవారికి కండువా మార్చగానే పదవులు ఇచ్చారని సీఎం దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనించారని, గతంలో కోమటిరెడ్డి వెంకట రెడ్డి, సంపత్ కుమార్ల శాసనసభ సభ్యత్వాలను రద్దు చేశారని ఆయన ఫైర్ అయ్యారు. హామీల అమలు, చట్టబద్ధత కల్పించడం ఈ సభ ద్వారా చేస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమరులైన వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి పదవులు ఇవ్వలేదని ఆయన దుయ్యబట్టారు. ధర్నా చౌక్ను వునరుద్ధరించి స్వేచ్ఛను కల్పించామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. రైతుల ఆదాయంలో తెలంగాణ 25వ స్థానంలో వుందని ఆయన పేర్కొన్నారు. రైతు చనిపోతే తప్పించి బతకడానికి హామీ ఇవ్వలేదన్నారు. రైతుల చావులను ప్రోత్సహించి బీఆర్ఎస్ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. అమరులైన కుటుంబాలకు తొమ్మిదిన్నరేళ్లలో ఏనాడు పిలిచి భరోసా ఇవ్వలేదు, భోజనం పెట్టలేదని సీఎం ఎద్దేవా చేశారు. ఉద్యమాలకు వేదికైన ధర్నా చౌక్ను తొలగించి నిర్బంధ పాలన చేశారని దుయ్యబట్టారు. 8 వేలకు పైగా రైతుల ఆత్మహత్యలు జరిగాయని, ఇవి ప్రభుత్వం చేసిన హత్యలు కావా అనీ ప్రశ్నించారు. రైతుల పంటలకు , రైతుల జీవితాలకు బీమా వుండాలని సీఎం తెలిపారు. పంట బీమా పథకాన్ని పెట్టి వుంటే రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు కాదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల చావుకు రూ.5 లక్షల వెలకట్టారని సీఎం విమర్శించారు. రైతుల వరి పంటను కొనలేదని, బతికున్నప్పుడు భరోసా ఇవ్వకుండా రైతు చనిపోయినప్పుడు వెల కట్టారని ఆయన మండిపడ్డారు.

ఉద్యమంలో నమోదైన కేసులపై ఎప్పుడైనా సమీక్షించారా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఈ కుటుంబంలోవున్న కొడుకు, అల్లుడు, కూతురికి పదవులు ఇచ్చారని, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ తన ఫాంహౌస్లో 150 ఎకరాల్లో వరి వేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ మాజీ సీఎం కుటుంబ సభ్యులపై ఎన్నో కేసులు వున్నాయని ఆయన తెలిపారు. ప్రైవేట్ కంపెనీలపై ఒత్తిడి తెచ్చి ఫాంహౌస్లో వడ్లు మద్దతు ధరకు కొనిపించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ మొదటి స్థానంలో లేదని,అబద్ధపు వునాదుల మీద ఎదిగిన పార్టీ బీఆర్ఎస్ అని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. కేసీఆర్ నిజంగా నీళ్లిచ్చి వుంటే పంపు సెట్ల సంఖ్య ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. 29 లక్షల పంపు సెట్ల వినియోగం పెరిగిందని,రైతులను దోపిడీ చేస్తున్న దళారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని రేవంత్ రెడ్డి నిలదీశారు. ప్రాణహిత-చేవెళ్ల ఎందుకు ఎండిపోయిందని ఆయన ప్రశ్నించారు. రైతుబీమా కింద లక్షా 21 వేల మందికి పరిహారం అందించారని, కాలువలతో రైతులకు నీళ్లు ఇచ్చి వుంటే 29 లక్షల పంపు సెట్లు ఎలా పెరిగాయని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరులో ఊరు,పార్లమెంట్లో నోరు లేకపోయినా కేసీఆర్ను గెలిపించామని రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు . తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ పదవ స్థానంలో వుందని సీఎం తెలిపారు. వరి వేస్తే భేష్ అన్నారు.. ఆ తర్వాత వరి వేస్తే ఉరే అన్నారని ధ్వజమెత్తారు. పాలమూరు జిల్లాకు కేసీఆర్ చేసింది ఏంటని ఆయన ప్రశ్నించారు. ముంపు బాధితులకు ఇళ్లు కట్టించి వుంటే కేసీఆర్కు ఎంతో గౌరవంగా వుండేదని రేవంత్ రెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ప్రాజెక్టేవీ పూర్తి కాలేదని ఆయన పేర్కొన్నారు. ఇసుక దోపిడీలో బీఆర్ఎస్కు వాటా లేదా అని ప్రశ్నించారు. పాలమూరు ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబీకులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇళ్ల స్థలాలు తీసుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తలసరి విద్యుత్ వినియోగంపై ఇన్ని రోజులు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ముఖ్యమంత్రి దుయ్యబట్టారు. ఇంతమంది రైతులు చనిపోతే రైతు రాజ్యం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యులను బయటికి పంపించొద్దని, వాళ్లు వినాలి , వాళ్లకు ఇదే శిక్ష అని రేవంత్ రెడ్డి స్పీకర్ను కోరారు. కృష్ణా, గోదావరి జలాల్లో వివక్షకు బీఆర్ఎస్ కారణం కాదా అని ఆయన ప్రశ్నించారు. నేరెళ్లలో ఇసుక దోపిడీపై నిరసన తెలిపిన దళితులను అణచివేయలేదా అని రేవంత్ రెడ్డి నిలదీశారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి 100 రోజుల సమయమిస్తాం

ఆ తర్వాత పోరాటం: బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హెచ్చరిక



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఇచ్చిన హామీలను తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చూపిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ హెచ్చరించారు. నాంపల్లి బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగం... వాస్తవానికి దూరంగా ఉందన్నారు. ఆరు గ్యారెంటీల కోసం నిధులను ఎలా అమలులోకి తెస్తారో చెప్పకుండా.. కారణాలు చెప్పవద్దన్నారు. గవర్నర్ ప్రసంగం చూశాక కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు. గవర్నర్ ప్రసంగంలో కీలకమైన రైతు రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలు లేవన్నారు. మొదటి డీఎస్సీ సమావేశంలోనే డీఎస్సీ అని కాంగ్రెస్ చెప్పిందని, కానీ ఎందుకు ప్రకటించలేదు? అని ప్రశ్నించారు. ఈ ప్రసంగంలో కాంగ్రెస్ కార్యాచరణ లేదన్నారు. పోలీస్ స్టేషన్లో గిరిజన యువతుల లాకప్ డెత్ జరిగిందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ నేతలే చెప్పినట్లుగా తాము 100 రోజులు వేచి చూస్తామని, తర్వాత ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాడుతామని తేల్చి చెప్పారు. కర్ణాటకలో ప్రయివేటు ట్రాన్సుపోర్ట్‌పై ఆధారపడి బతుకుతున్నవారు ఉపాధి లేకుండా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్నారు. సాకులు చెప్పి తప్పించుకుంటే ఊరుకోమన్నారు.

# దళిత గిరిజన వర్గాలను అభ్యున్నతిలోకి తీసుకురావాలి


● కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తెచ్చాం ● తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆర్థికంగా వెనుకబడిన దళిత గిరిజన వర్గాలను అభ్యున్నతిలోకి తీసుకురావాలని ,ఉన్నతమైన ఆలోచనతోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తెచ్చామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా నిధులను జనాభా దామాషా ప్రకారం దళిత గిరిజనుల కోసమే ఖర్చు పెట్టాలని, ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా వారికోసం నిధులను ఖర్చు పెడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం హైదరబాద్ రవీంద్ర భారతిలో జరిగిన గిరిజన,ఉద్యోగ,విద్యార్థి,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.. పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), గిరిజన ఎమ్మెల్యే లకు నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో.. రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మనది ప్రజలందరిది. తాడిత, పీడిత, దళిత, గిరిజన అణగారిన వర్గాలు నోరు లేనటువంటి వారికి గొంతుకగా నిలిచేదే కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం అన్నారు. కొలువుదీరిన కొత్త శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నుంచి 23 మంది ఎస్సీ,ఎస్టీవర్గాలకు చెందిన శాసనసభ్యులు ఎన్నికయ్యారు. ప్రజా జీవితం పట్ల అంకితభావం కలిగిన విద్యావంతులు ,సమాజ సేవా తత్పరులు, ఎమ్మెల్యే అనేది పదవిలాగా కాకుండా బాధ్యత అని గుర్తించిన దళిత, గిరిజన యువ ఎమ్మెల్యేలు గెలవడం ఈ సమాజానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కన్నారు. కోరి కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు తలెత్తుకొని జీవించే విధంగా ఇల్లు లేని వారికి ఇండ్లు, కొలువులేని వారికి ఉద్యోగాలు, స్వయం ఉపాధి పథకాలకు పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వం చేయూతను ఇస్తుందని బరోసా ఇచ్చారు. ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి తొలి క్యాబినెట్ లోనే సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో..జరిగిన మంత్రి మండలి చరిత్రలో ఎప్పుడు లేని విధంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని వివరించారు.ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే అసెంబ్లీ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని పెంచుతూ రెండు గ్యారెంటీలు అమలు చేశాం.మిగతా నాలుగు గ్యారంటీలను మొదటి వంద రోజుల్లో అమలు చేస్తాం.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడం వల్ల రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీలు ఎక్కువగా లబ్ధి పొందుతారు. గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్య, విద్య, వైద్యం తదితర సమస్యల పరిష్కారానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. చట్ట సభల్లో మీ గొంతుకను వినిపిస్తాం. విధానపరమైన నిర్ణయాల్లో మీ ఆర్థిక వాటా మీకు వచ్చే విధంగా కృషి చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
నిట్ నెం.45/DIV.13 (Old-7B)/GHMC/2023-24, తేదీ: 16-12-2023
పని పేరు: సివిల్ పనుల సంఖ్య 4. అంచనా వ్యయం : రూ. 22.39 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేది మరియు సమయం: క్రమ సంఖ్య 1 పనికి ప్రారంభ తేది మరియు సమయం : 16-12-2023 మ॥ 4.30 గం॥ల నుండి 19-12-2023 మ॥ 4.30 గం॥ల వరకు. క్రమ సంఖ్య 2 నుండి 4 పనులకు ప్రారంభ తేది: 18-12-2023 మ॥ 4.30 గం॥ల నుండి 21-12-2023 మ॥ 4.30 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 13,(Old-7B), (KZ), GHMC, ఖైరతాబాద్, హౌదరాబాద్, సెల్ 9154960552. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 13 (Old-7B), GHMC
DIPR.RO.No.7835-PP/CL/Advt/1/2023-24 , Dt : 16-12-2023

# సంపాదకీయం




ఐక్యరాజ్య సమితి ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యు.యన్.ఒ.డి.సి) సంస్థ, గ్లోబల్ హోమిసైడ్ స్టడీ యొక్క నాల్గవ ఎడిషన్ ను విడుదలచేసింది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉద్దేశపూర్వక నరహత్య పోకడలు మరియు తీరును, నేర కార్యకలాపాలు మరియు వ్యక్తుల మధ్య సంఘర్షణలకు సంబంధించిన నరహత్యలను , ఇంకా మానవ హక్కుల కార్యకర్తలు, మానవతావాద కార్యకర్తలు, జర్నలిస్టులను ఉద్దేశపూర్వకంగా చంపడం వంటి "సామాజిక–రాజకీయ ప్రేరేపిత నరహత్యలను" నివేదిక పరిశీలించింది. వాతావరణ మార్పు, జనాభా మార్పులు, అసమానత, పట్టణీకరణ మరియు సాంకేతిక మార్పులు వంటివి నరహత్యల రేటును ఎలా ప్రభావితం చేస్తాయో తెలిపింది. జనాభా, వయస్సు మరియు బాధితుల లింగ ప్రొఫైల్‌లను హైలైట్ చేసింది. గ్లోబల్ హోమిసైడ్ స్టడీ నేర కార్యకలాపాలకు సంబంధించిన నరహత్యలు, వ్యక్తుల మధ్య హత్యలు మరియు సామాజిక–రాజకీయంగా ప్రేరేపించబడిన నరహత్యలు అనే మూడు వర్గాలను కవర్ చేసింది. ఉద్దేశపూర్వక నరహత్యను "మరణం లేదా తీవ్రమైన గాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఒక వ్యక్తిపై చట్టవిరుద్ధమైన మరణం" అని నిర్వచించబడింది. ఈ వర్గీకరణలో హత్యలు, పరువు హత్యలు, ప్రాణాంతకమైన తీవ్రమైన దాడులు, తీవ్రవాద కార్యకలాపాల ఫలితంగా సంభవించే మరణాలు, స్త్రీ హత్యలు, శిశుహత్యలు మరియు చట్టవిరుద్ధమైన హత్యలతో సహా వివిధ రకాల ఉద్దేశపూర్వక హత్యలు ఉన్నాయి.

## నరహంతాన్ని అంతం చేద్దాం..!!!

*2021లో సాయుధ పోరాటం మరియు ఉగ్రవాదం వలన జరిగిన మరణాల కంటే నరహత్య కారణంగానే ఎక్కువ మంది మరణించారని, ప్రపంచవ్యాప్తంగా గంటకు సగటున 52 మంది ప్రాణాలు కోల్పోయారని యు యన్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ నివేదికలో తెలిపింది. 2019 నుండి 2021 వరకు, ప్రపంచవ్యాప్తంగా సగటున 4,40,000 మరణాలు నరహత్యల కారణంగా సంభవించాయని నివేదిక వెల్లడించింది. 2021 సం.లో 4,58,000 నరహత్యలు జరిగిన కారణాన ఈ సంవత్సరాన్ని ప్రాణాంతక సంవత్సరం అని తెలిపింది. ఈ నరహత్యలలో 81శాతం పురుషులు,19 శాతం మహిళలు ఉన్నారు. బాధితుల్లో సన్నిహిత భాగస్వామ్యులు మరియు కుటుంబ సంబంధితమైనవి 31 శాతం, ఇతర వ్యక్తుల మధ్య 18 శాతం, వ్యవస్థీకృత నేరం మరియు ముఠా సంబంధితమైనవి 22 శాతం, ఇతర నేరాలకు సంబంధించినవి 16 శాతం, సామాజిక–రాజకీయ సంబంధిత మైనవి 14 శాతంగా ఉన్నాయి. ఒక లక్ష జనాభాకు జరిగిన ఈ హత్యల సంఖ్యను నరహత్యా రేటు అని అంటారు. ప్రపంచ వ్యాప్తంగా సగటు హత్యా రేటు 5.8గా ఉంది. 2021 సం.లో తలసరి ప్రాంతీయ నరహత్యల రేటు 15 మందితో అమెరికా ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. 12.7 మందితో ఆఫ్రికా తరువాత స్థానంలో ఉంది. సంఖ్యా పరంగా చూస్తే అత్యధికంగా ఆఫ్రికాలో అత్యధికంగా 1,76,000 నరహత్యలు నమోదయ్యాయి. అమెరికాలో 1,54,000 మంది హత్య గావింపబడ్డారు. ఆసియాలో 109,000 మంది, ఐరోపాలో 17,000, మరియు ఓషియానియాలో 1,000 ఉద్దేశపూర్వక హత్యలు జరిగాయి. అమెరికాలో జరిగిన చాలా హత్యలలో 75 శాతం తుపాకీలు ఉపయోగించబడ్డాయి. ఐరోపా మరియు ఆసియాలో తుపాకీ హత్యలు వరుసగా 17 మరియు 18 శాతంగా ఉన్నాయి. నరహత్య బాధితుల్లో 81 శాతం పురుషులు మరియు మిగిలిన 19 శాతం మహిళలు ఉన్నారు. మహిళల్లో 54 శాతం ఇంట్లోను మరియు మిగిలిన శాతం సన్నిహిత భాగస్వామి హత్యల బాధితుల్లో ఉన్నారు. మొత్తం నరహత్యలలో 15 శాతం ( 71,600 ) మంది పిల్లలు కావడం గమనార్హం. ప్రపంచ నరహత్యలలో తొమ్మిది శాతం మానవ హక్కుల రక్షకులు, పర్యావరణ పరిరక్షకులు, సంఘం నాయకులు, పాత్రికేయులు, సహాయక సిబ్బంది ఉద్దేశ్యపూర్వకంగానే హత్య గావింపబడ్డారు. 2010–2016 కంటే అధికంగా 2017–2022 కాలంలో మానవతా సహాయ కార్మికులకు ముప్పు పెరిగింది. అక్టోబర్ 2023లో గాజా స్ట్రిప్ మరియు ఇజ్రాయెల్‌లో శత్రుత్వాలు ప్రారంభమైనప్పటి నుండి 12 నవంబర్ 2023 వరకు, 100కి పైగా యు.యన్.ఆర్.డబ్లు. ఉద్యోగులు మరణించారు. ఐక్యరాజ్యసమితి చరిత్రలో ఇది అత్యధిక సంఖ్యలో సహాయక సిబ్బంది మరణాలను సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టులు పెరుగుతున్న ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. 2022లో 44% మరణాలు సంఘర్షణ, నేరం,అవినీతి ప్రాంతాలలో సంభవించాయి. వీరిలో పురుష జర్నలిస్టులు 90% పైగా ఉన్నారు. సహజ వనరుల కొరత ఇప్పటికే వనరులపై పోటీతో ఉద్దేశపూర్వక హత్యలపై ప్రభావం చూపుతోంది. హింస పెరుగుదలకు దారి తీస్తుంది. నరహత్య రేటుపై జనాభా, ఆర్థిక,సామాజిక, సాంకేతిక మరియు వాతావరణ ప్రభావాలు ఒక్కో ప్రాంతాన్ని బట్టి మారవచ్చని యు.యన్.ఒ.డి.సి అంచనా వేసింది. నివేదిక ప్రకారం, 2100 సంవత్సరానికి యువ జనాభా, కొనసాగుతున్న అసమానత మరియు వాతావరణ సంబంధిత షాక్‌లు మరియు ఒత్తిళ్ల కారణంగా ఆఫ్రికా అత్యంత హాని కలిగించే ప్రాంతంగా ఉంటుందని సంబంధించిన అంచనాలు సూచిస్తున్నాయి. 2030 సం.లో ప్రపంచ నరహత్యల రేటు 4.7కు తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు యు యన్ ఒ డి సి తెలిపింది. ఈ లక్ష్యాన్ని చేరుకోడానికి , నరహత్యలు తగ్గడానికి ప్రతీ దేశం వ్యక్తిగత పరిష్కారాలు అన్వేషించి నరహంతానికి అంతం పలకడానికి కృషి చేయాలి.*

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# తెలంగాణ ప్రభుత్వానికి కొత్త పథకాలు తెచ్చిన తంటా!

**శిరందాసు నాగార్జున**
**9440222914**

■ పథకాల వల్ల ఎక్కువ మంది లబ్ధి ■ ఆర్థికంగా ప్రభుత్వానికి పెను భారం ■ ఉచిత మహిళా ప్రయాణం మరింత భారం ■ ఆర్టీసీ నెత్తిన తాటి కాయ పడినట్టే ■ ఉచిత ప్రయాణంపై ఆటోడ్రైవర్లు ఆందోళన ■ ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు కొన్ని సీట్లు కేటాయించాలన్న డిమాండ్

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఓ కొత్త పథకం పెద్ద తంటా తెచ్చిపెట్టింది. ప్రభుత్వ పథకాల వల్ల ఎక్కువ మంది లబ్ధిపొందుతారు. సాధారణంగా ఆ పథకం పరిధిలోకి రానివారు కొందరు ఈర్ష్యపడుతుంటారు. అంతేగానీ, ఎవరూ నష్టపోరు. అయితే, ఈ పథకం ఒక వర్గానికి తీవ్ర నష్టం కలిగించింది. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో భాగంగా 'మహాలక్ష్మి పథకం' ప్రకటించింది.

ఇందులో తెలంగాణ మహాలక్ష్మి ఆర్థిక సహాయ పథకం, తెలంగాణ మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం, తెలంగాణ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మూడు ఉన్నాయి. అందులో మొదటగా 'ఉచిత బస్సు ప్రయాణ పథకం'ని ఈ నెల 9న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మహిళలు అత్యంత ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నొలబెట్టుకుందన్నారు. ఈ పథకం ద్వారా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ అందరూ తెలంగాణ అంతటా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకాన్ని 7,290 బస్సులకు వర్తింపజేస్తున్నారు. దీనికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. దీంతో, రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎక్కువ మంది బస్సులు మాత్రమే ఎక్కుతున్నారు. మెట్రో రైళ్లు, ఆటోలు ఎక్కేవారు బాగా తగ్గిపోయారు. దీంతో, బస్సులన్నీ మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం గురించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ప్రతిరోజూ టీఎస్ఆర్‌టీసీ బస్సుల్లో ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సుల ఆక్యుపెన్సీ పెరుగుతుందన్నారు. ఈ నెల 11వ తేదీ కార్తీక సోమవారం కావడంతో రికార్డు స్థాయిలో 50 లక్షల మందికి పైగా ప్రయాణించినట్లు ఆర్టీసీ ఆపరేషన్ ఈడీ మునిశేఖర్ చెప్పారు. ఈ పథకం వల్ల మహిళా ప్రయాణికుల సంఖ్య ఏడాదికి 40 శాతం



నుంచి 55 శాతానికి పెరుగుతుందని అంచనా.

ఇంతవరకు బాగానే ఉంది. మహిళలందరూ బస్సులు ఎక్కడం వల్ల ఆటోలు ఎక్కే మహిళలు లేరు.రాష్ట్రం అంతటా ఇదే సమస్య. ఈ పథకం వల్ల తాము ఉపాధి పోయి వీధినపడుతున్నామని ఆటోడ్రైవర్లు ఆందోళనకు దిగారు. మహిళలందరూ ఆర్టీసీ బస్సులు ఎక్కితే, ఎన్నో ఏళ్లుగా ఆటోలనే నమ్ముకున్న తాము బతికేదెలా అని వారు ప్రశ్నిస్తున్నారు. తాము కుటుంబాలతో సహా రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారు వాపోతున్నారు. ఈ పథకం మహిళలకు మంచిదైనా, తమకు కష్టాలు తెచ్చిపెట్టిందని గగ్గోలు పెడుతున్నారు. ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షలకు పైగా ఉంటారని ఒక అంచనా. తమ ఇళ్ల అద్దెలు, పిల్లల చదువులకు ఫీజులు ఎలా కట్టాలని ప్రశ్నిస్తున్నారు. ఇంతకు ముందు విద్యార్థుల బలిదానాలు జరిగాయని, ఇప్పుడు ఆటోడ్రైవర్ల బలిదానాలు జరగాలా? అని వారు ప్రశ్నిస్తున్నారు. ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించారు. మహాలక్ష్మి పథకం రద్దుపై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే డ్రైవర్లపై ఉన్న అన్ని రకాల ట్యాక్స్ లను రద్దుచేసి, తమకు ప్రతి నెలా రూ.20వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఆటో రిక్షా కోసం రోజుకు రూ.400 అద్దె చెల్లించాలని, డీజిల్/పెట్రోల్ కోసం మరో రూ.400 ఖర్చు చేస్తున్నామని, ఇప్పుడు తమ సంపాదన పడిపోయిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ పథకం వల్ల ఎన్నడూ లేని మరో సమస్య వచ్చి పడింది. ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు కొన్ని సీట్లు కేటాయించాలని పురుషులు డిమాండ్ చేస్తున్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళలతో బస్సులు నిండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్మూర్‌లో వాసు అనే వ్యక్తి బస్సు ముందు నిలబడి పురుషులకు కూడా కొన్ని సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశాడు.

మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని స్వాగతిస్తున్నామని, అయితే, తమను అన్ని రకాలుగా ఆదుకోవాలని రాష్ట్ర డ్రైవర్ల సంఘాల జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం, కో–కన్వీనర్లు వి.కిరణ్, బి.శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు.కర్నాటకలో మాదిరిగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. వాహన రంగ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో నిరవధిక సమ్మెకు దిగుతామని ఆటో డ్రైవర్లు హెచ్చరించారు. ఆటో డ్రైవర్ల సమస్యపై ప్రముఖ సినిమా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా స్పందించారు. "ఆటో డ్రైవర్ల పరిస్థితి చాలా చాలా ఘోరంగా ఉంది వారి గురించి ఏదైనా ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి" అని ట్వీట్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా ఆటోడ్రైవర్ల సమస్యను పరిశీలించి, వారిని ఆదుకొనవలసిన అవసరం ఉంది.

# శాసనసభలో పెరుగుతున్న దూషణ భూషణలు



**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్,**
**,9849328496.**

■ ప్రధాన రాజకీయ పార్టీలకు సలహాలు,సూచనలు ■ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన బాధ్యత మీదే ■ ప్రముత్వంపై అప్పుడే దాడి మొదలెట్టిన విపక్ష బిఆర్ఎస్ ■ అవసరానికి మించిన అప్పులపై నిలదీతలు మొదలు ■ నిధుల దుర్వినియోగంపై కచ్చితంగా తప్పదు శిక్షలు

ఇటీవలే తెలంగాణాలో ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి.రాష్ట్రం ఏర్పడినాక దశాబ్ధకాలానికి ప్రజలు మనసు మార్చుకొని,కాంగ్రేసుకు కూడా ఒకసారి అవకాశం ఇచ్చిచూద్ధామని ముందుకొచ్చారు. కాంగ్రేస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసింది.కనుక కృతజ్ఞతతో ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. రేవంత్ రెడ్డి,కాంగ్రేస్ అధినాయకత్వం ఉమ్మడిగా ప్రజలకు అనేక వాగ్ధనాలను చేశారు.ప్రజలు వారి మాటలను విశ్వసించారు.పట్టం కట్టిన ప్రజలకు సాకులు చెప్పకుండా...ఆర్ధిక భారం అంటూ వాయిదాలు వేయకుండా, కాలపరిమితి లోపల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకొనే వైపు తమ దృష్టిని సారించాలి.బిఆర్ఎస్ పై కక్ష సాధించటం తక్షణ అవసరం కాదు.దానికోసం కాలాన్ని హృదా చేయరాదు.అది ప్రజాస్వామిక లక్షణం కూడా కాదు.బీఆర్ఎస్ ఆర్ధిక నేరాలు, అధికార దుర్వినియోగం చేసిందని విపక్షాలు ఆరోపించాయి. నిర్ధిష్ట సాక్షాధారాలు ఉంటే , వాటిలో నిజానిజాల నిగ్గును తేల్చటానికి పారదర్శక విచారణకు కాంగ్రేస్ ప్రభుత్వం ఆదేశించాలి.సిట్టింగ్ జడ్జికిగానీ, సీబీఐకి గానీ కేసులను అప్పగించాలి. చేతికి మట్టి అంటకుండా నిష్పాక్షిక దర్యాప్తుకు ఆదేశించాలి. విచారణ కక్షసాధింపుగా కాకుండా, ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా ఉండాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసి ఉంటే,చట్టానికి ఎవరూ అతీతులు కారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రి వర్గం పూర్తి ఏకాగ్రతను పాలన పై చూపించాలి.నిధుల సమకూర్చుకోవటం పై ఆలోచనలు చేయాలి.బీజేపీ ప్రభుత్వం మొదటి నుండి తెలంగాణ పై చిన్నచూపు చూసింది.న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా కేసీఆర్ ప్రభుత్వాన్ని వేధించింది.ఆయన పై ఉన్న వ్యక్తిగత విభేధాలను మనసులో పెట్టుకొని తెలంగాణ ఆకాంక్షలను అనేక విషయాల్లో అణచివేసింది.తెలంగాణ ఏర్పాటు సమయంలో ఆ నాడు ప్రధానిగా మన్ మోహన్ సింగ్ ఇచ్చిన హామీలను ఏఒక్కటీ నెరవేర్చ లేదు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా,లోక్ సభలో మొరపెట్టినా మోదీ ఏ ఒక్కదానికీ స్పంధించ లేదు.నీళ్ళకోసం భారీ ఎత్తిపోతల ప్రాజెక్టులు కావాలి.అంతకు మించితెలంగాణకు గత్యంతరం లేదు.పరిశ్రమలకు,గృహ అవసరాలకు విద్యుత్ కోసం అనేక సంక్షేమ పథకాల అమలు కోసం దేశంలో నిధులు భారీగా కావాలి. ఇతర రాష్ట్రాలవలే తెలంగాణ ప్రభుత్వం కూడా తన అవసరాల కోసం అప్పులుచేసింది.అప్పుచేయటం తప్పుకాదు.దేశంలో ఏ రాష్ట్రానికి అప్పులు లేవు? దేశం కోసం ప్రధాన మంత్రి మోదీ హాయాంలో బీజేపీ ప్రభుత్వం అప్పులు చేయలేదా ?,100 లక్షల కోట్ల అప్పులు ఈ తొమ్మిదేళ్ళలో చేశాడు.మొత్తం నేటి భారత దేశం అప్పు రూ.155 లక్షలకోట్లు. అభివృద్ధి చెందిన అమెరికాకు, జర్మనీ,జపాను దేశాలకు అప్పులు లేవా? అభివృద్ధి కోసం అప్పు చేయటం తప్పు కాక పోగా, అవసరం కూడా. 2023–2024మార్చి నాటికి మన తెలంగాణ రాష్ట్ర స్థూలఉత్పత్తి (జీ.ఎస్.డి.పీ)లో 27.8 శాతం మాత్రమే అప్పు ఉంది.ఏడాది లోపు రుణాల చెల్లింపులు కూడా 3.6 శాతం తో రిమార్కు లేకుండా సకాలంలో వడ్డీతో సహా చెల్లింపులు జరుగుతున్నాయి. పైగా బీజేపీ, కాంగ్రేస్ పాలిత రాష్ట్రాలు చేసిన అప్పులు వాటి జీఎస్డీపీ తో పోలిస్తే తెలంగాణ అప్పులు చాలా తక్కువ.తాజా గణాంకాలు ఎవరైనా పరిశీలించవచ్చు.

అందుకే ఆర్.బీ.ఐ. తాజా నివేదికలో దేశంలో మిగతా రాష్ట్రాల కంటే తెలంగాణ తన సొంత పన్ను రాబడిలో 84.2 శాతం సాధించి, అగ్రభాగన నిలిచింది.అన్ని విధాల తెలంగాణను మొదటి వరసలో నిలిపిన ఘనత కేసీఆర్ దే. తెలంగాణ రుణాలు" ఎఫ్.ఆర్.బీ.యం" పరిధికి లోబడే ఉన్నాయని కేంధ్ర ప్రభుత్వం పార్లమెంట్ లో స్వయంగా ప్రకటించింది కూడా. ఉత్తమ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి జరగలేదనీ,అన్ని అనుమతులు ఉన్నాయనీ,పార్లమెంట్ సాక్షిగా కేంద్ర జలవనరుల శాఖా మంత్రి బీఆర్ఎస్ ప్రభుత్వానికి క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చారు.పైగా కాళేశ్వరం ప్రాజెక్ట్ తలమానికం అని,కేంద్ర నీటిపారుదల అధికారులను ఈ ప్రాజెక్ట్ ను అధ్యనం చేయటానికి పంపుతామని ప్రశంశసల జల్లు కురిపించారు. తాగునీటికోసం మిషన్ భగీరథ ప్రాజెక్ట్ ను ప్రారంభం చేస్తూ సాక్షాత్ ప్రధాన మంత్రి కేసీఆర్ ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించారు.పార్లమెంట్ లో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏవిషయం మాట్లాడినా నీళ్ళకోసమే పరితపిస్తుందని మోదీ కేసీఆర్ ను అభినంధించిన సంధర్భం కూడా ఉంది. నేడు రాష్ట్రంలో మూడు షిఫ్టుల్లో పరిశ్రమలు నడుస్తున్నీయి.ఐటీ రంగంలో గణనీయమైన అభివృద్ధి జరిగింది.2014 లో విద్యత్ రంగంలో 7,778 మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం ఉంటే, ప్రస్తుతం 26000 మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం ఉంది.కేసీఆర్ పాలనలో ప్రభల ఆర్ధికశక్తిగా తెలంగాణ గతంతో పోలిస్తే ఎంతో ఎదిగింది.తలసరి ఆదాయం 152 శాతం, జీఎస్డీపీ 160 శాతం సాధించింది. దేశం అయినా రాష్ట్ర మైనా అభివృద్ధి చెందింది అని చెప్పడానికి దాని తలసరి ఆదాయమే గీటు రాయి.2014–15లో తెలంగాణ ఆదాయం రూ.1,24,104 కోట్లు ఉంటే 2023–24లో రూ.3,12,398కోట్ల కి ఎగబాకింది. అంటే ఇదే సమయంలో భారత దేశం తలసరి ఆదాయం రూ86,647కోట్ల నుంచి రూ 1,72,276 కోట్ల కి పెరిగింది. అంటే భారతదేశం కంటే తెలంగాణా తలసరి ఆదాయం 1,40,122 కోట్లు ఎక్కువ. అలాగే 2014–15 తో పోలిస్తే 2022–23 ఆర్ధిక సంవత్సరంలో తెలంగాణ తలసరి ఆదాయం 152 వృద్ధి శాతం ఎక్కువ.అదే సమయంలో భారత దేశం తలసరి ఆదాయ వృద్ధి 99 శాతానికే పరిమితమైంది. అంటే మొత్తం మీద భారత దేశంతో పోల్చినా,దేశంలో ఏ ఇతర రాష్ట్రాలతో పోల్చినా తెలంగాణ పరిస్థితి మెరుగ్గానే ఉంది.ఇవి కాకి లెక్కలు కావు. తెలంగాణ రాష్ట్ర నూతన ఆర్ధిక శాఖామంత్రి భట్టి విక్రమార్క నిన్న విడుదల చేసిన "తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్" అనే పుస్తకంలో వెల్లడైన వాస్తవాలు. కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వం అనుకూలంగా ఉన్నంత కాలం అన్నీ సానుకూల ప్రకటనలే వెలువడుతాయి. కేసీఆర్ ప్రభుత్వ పనితీరుకు మెచ్చి అనేక రంగాలలో కేంద్ర ప్రభుత్వమే స్వయంగా అనేక సార్లు బహుమతులను,ప్రశంసలను అంధించింది.తీరా ఎన్నికల ప్రచారానికి రాష్ట్రానికి వచ్చినప్పుడు దేశ ప్రధాని మోదీ "కాళేశ్వరం కేసీఆర్ కు ఏ.టీ.యం.గా ఉపయోగపడింది" అని ప్రకటించటం బీజేపి ద్వంధ నీతికి నిదర్శనం.పార్లమెంటులో ప్రశంస, భహిరంగ సభలో విమర్శ.ప్రజలు ఏమాటలను విశ్వసించాలి?

(మిగతా రేపటి సంచికలో)

# వై నాట్ 175 సాధ్యమా?

**బి. వెంకట రమణ**
**94407 40015**

■ రెండోసారి గెలిచేందుకు ప్రయత్నాలు ముమ్మరం ■ రాష్ట్రవ్యాప్తంగా 60 నుంచి 80 మంది అభ్యర్థులను మార్చే ప్రయత్నం ■ కేసీఆర్ చేసిన తప్పు.. ఏపీలో రిపీట్ కాకుండా చూసే పనిలో జగన్ ■ అందుకే సీనియర్లు, మంత్రులు, సన్నిహితులకు జలక్ ■ పలు స్థానాల్లో కొత్త అభ్యర్థులు ఖాయం

(నిన్నటి సంచిక తరువాయి)

ఉమ్మడి కడప జిల్లాలో కమలాపురం, మైదుకూరు,బద్వేలు నియోజకవర్గాల్లోనూ ఛేంజెస్ పక్కా అని చర్చ నడుస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లా కొడమూరు, నంది కొట్కూరు, ఆదోని, పత్తికొండ నియోజకవర్గాల్లో మార్పులకు అవకాశం ఉందని తెలుస్తోంది. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబును కాకినాడ ఎంపీగా పంపే ఛాన్స్ ఉంది. పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబు స్థానంలో వంగా గీతకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అమలాపురంలో విశ్వరూప్ స్థానంలో ఆయన కొడుకు శ్రీకాంత్‌కు టికెట్ ఇస్తారని చర్చ ఉంది. విజయవాడ సెంట్రల్, విజయవాడ పశ్చిమ, తిరువూరు, పెడన, నందిగామ, పామర్రు, మైలవరం ఎమ్మెల్యేలను కూడా మార్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఎన్నికల కదనరంగంలో గట్టి పోటీ వైసీపీ, టీడీపీ–జనసేన మధ్యే. దీంతో జనసేనాని గతంలో పోటీ చేసిన గాజువాక నియోజకవర్గం, లోకేష్ బరిలో నిలిచిన మంగళగిరిని ప్రధానంగా టార్గెట్ చేశారు జగన్. ఆ రెండు నియోజకవర్గాల్లోనూ వైసీపీ హవా నడిచిన్పటికీ.. ఈసారి కొత్త ఇన్‌చార్జ్‌లను రంగంలోకి దించడం హాట్ టాపిక్ అయింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత పవన్, లోకేష్‌కు ప్లస్ కాకూడదన్నది జగన్ వ్యూహం. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎమ్మెల్యేల పని తీరుపై జగన్ ఫోకస్ పెట్టారని తెలిసిపోతోంది. గడిచిన 6 నెలలుగా 6సార్లు సర్వేలు నిర్వహించారు. ప్రతీ సర్వేలో ఆళ్లకు 30 శాతం మాత్రమే ఫలితాలు రావడం.. లోకేష్‌కు 40 నుంచి 56 శాతం అనుకూలంగా ఉన్నట్టు ఫలితాలు రావడంతో ఆళ్లను పక్కన పెట్టాలన్న నిర్ణయానికి వచ్చారు జగన్. ఈ విషయాన్ని ముందుగానే పసిగట్టిన ఆర్కే రాజీనామా చేసి తప్పుకున్నారు. అయితే



ఆర్కే రాజీనామా వెనక డిఫరెంట్ వెర్షన్స్ వినిపిస్తున్నాయి. కిందటి ఎన్నికల్లో నారా లోకేశ్‌ను ఓడించింది ఆళ్ల రామకృష్ణారెడ్డే! గత కొద్ది కాలంగా ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. నిజానికి ఆళ్ల మంత్రి పదవి ఆశించారు. మంత్రి పదవి ఇస్తానని జగన్ కూడా హామీ ఇచ్చారు.

కాని ఇచ్చిన హామీని జగన్ నిలబెట్టుకోలేదు. ఆళ్లకు మంత్రి పదవి ఇవ్వలేదు. అప్పట్నుంచే ఆళ్లలో అసంతృప్తి బీజం పడింది. తర్వాత తన సోదరుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి రాజ్యసభ సభ్యత్వాన్ని ఇవ్వడంతో కొన్నాళ్ల పాటు పార్టీ పట్ల విధేయుడిగానే ఉన్నారు. మంత్రి వర్గ విస్తరణలో తనకు తప్పక అవకాశం లభిస్తుందని భావించారు. అప్పుడు కూడా ఆళ్లకు నిరాశే ఎదురయ్యింది. ఆ తర్వాత ఆయన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీ పట్ల, అధినేత పట్ల అసంతృప్తితో ఉన్నారనే వార్తలు చాలానే వచ్చినప్పటికీ ఎప్పుడూ కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా, జగన్‌కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదుపార్టీలో తనకు బాగానే ఉందని, జగన్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, పార్టీ టికెట్ ఇస్తే మళ్లీ పోటీ చేస్తానని రామృష్ణారెడ్డి పలు సందర్భాలలో చెప్పిన విషయం తెలిసిందే. ఆళ్ల అసంతృప్తికి మంత్రి పదవో, మరోటో కాదు. తనకు తెలియకుండా నియోజకవర్గానికి సంబంధించి, నియోజవర్గంలో పార్టీకి సంబధించిన కొన్ని నిర్ణయాలు తనకు తెలియకుండా జరుగుతున్నాయన్నది ఆళ్ల రామకృష్ణారెడ్డి భావన. గంజి చిరంజీవి నియోజకవర్గంలో చక్రం తిప్పడం.. తనకు తెలియకుండ పార్టీ ఆఫీస్ ఓపెన్ చేయడం లాంటి పనులతో ఆళ్ల రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

అయితే ఆళ్ల వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేసి ఉండవచ్చని తన సోదరుడు అయిన అయోధ్యరామిరెడ్డి చెప్పడం ఇక్కడ గమనించాల్సిన విషయం.

మొత్తంగా సార్వత్రిక ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తాయని సర్వేల్లో తేలడంతో వైసీపీ పెద్దల్లో కలవరం కనిపిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందనుకున్నచోట, బలమైన టీడీపీ నేతలు పోటీ చేస్తున్న చోట్ల సిట్టింగులను పక్కకు పెట్టాలని డిసైడ్ అయ్యారు. అయితే వారిని కనీసం సంప్రదించకుండా మార్పు చేస్తుండడంతో వారు జీర్ణించుకోలేకపోతున్నారనేది ఇంటర్నల్ టాక్. కానీ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలవదని భావించేవాళ్లే బయటకు వెళ్తున్నారనే మరోవాదన కూడా వినిపిస్తోంది

# అయోధ్య రాముని దర్శించాలనుకునే భక్తులకు గుడ్ న్యూస్

అయోధ్య : వచ్చే నెలలో అయోధ్య రామ మందిరం ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు భారతీయ రైల్వే శుభవార్త చెప్పింది. అయోధ్యను దర్శించుకునేందుకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం తొలి వంద రోజులు ఏకంగా 1000కి పైగా ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. దేశంలోని ప్రధాన నగరాల నుంచి అవన్నీ అయోధ్యకు పరుగులు తీయనున్నాయి. అయోధ్యలో నిర్మిస్తున్న శ్రీ రాముడి దేవాలయం ప్రారంభోత్సవానికి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జనవరి 22న అయోధ్య రామమందిరం ప్రారంభం కానుండగా, 23న శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుంది. అదే రోజు నుంచి భక్తులకు ఆలయ దర్శనం అందుబాటులోకి వస్తుంది. అదే నెల 19 నుంచి రైళ్లు అందుబాటులోకి వస్తాయి. అవన్నీ ఢిల్లీ, ముంబయి, పుణె, కోల్‌కతా, నాగ్‌పూర్, లక్నో, జమ్మూ సహా వివిధ ప్రధాన నగరాల నుంచి నడుస్తాయి. డిమాండ్‌ను బట్టి రైళ్ల సంఖ్య మరింత పెంచుతామని అధికారులు తెలిపారు. మరొక వైపు భక్తుల తాకిడిని తట్టుకునేలా అయోధ్య రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించారు. రోజుకు 50 వేల మంది వరకు రాకపోకలు సాగించే అవకాశం ఉండడంతో ఆ మేరకు దాని సామర్థ్యాన్ని పెంచారు. జనవరి 15 నాటికి ఇది పూర్తిగా అందుబాటులోకి వస్తుంది.



### ఒమన్ సుల్తాన్ హైతమ్‌తో
## ప్రధాని మోడీ భేటీ

● ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చ ● వాణిజ్యం, పెట్టుబడులపై కూడా సమీక్ష ● వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత బలం



న్యూఢిల్లీ : ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌తో ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలో భేటీ అయ్యారు. ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వాణిజ్యం, పెట్టుబడులు తదితర అంశాలపై చర్చించారు. దేశాధినేత హోదాలో హైతమ్ బిన్ తారిక్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. భారత్–ఒమన్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత బలం చేకూరింది. ఒమన్ సుల్తాన్ హైతమ్, ప్రధాని మోడీ మధ్య చర్చలకు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ వేదికగా నిలిచింది అని భేటీ అనంతరం విదేశాంగశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదల, భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పరస్పర సహకార మార్గాలు అన్వేషించడం తదితర అంశాలపై నేతలు ఇద్దరూ చర్చించినట్లు బాగ్చి తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ సహా పలువురు కీలక నేతలు సుల్తాన్ హైతమ్‌కు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాల నుంచి హైతమ్ గౌరవ వందనం స్వీకరించారు. ఆయన భారత్ పర్యటన ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాల్లో ఒక మైలురాయిగా నిలుస్తుందని విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. ఇద్దరు నేతల మధ్య చర్చలు ఉత్పాదకత దిశగా సాగినట్లు తెలిపింది. భారత్, ఒమన్ చాలా కాలంగా వ్యూహాత్మక భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. వాణిజ్యం, పెట్టుబడుల్లో పరస్పరం సహకరించుకుంటున్నాయి.

# నిరుద్యోగం వల్లే అలజడి

● పార్లమెంట్ దాడి వెనుక అసలు కారణం ● ప్రధాని మోడీ విధానాల వల్లే ఆ ఘటన ● ద్రవ్యోల్బణం మరొక కారణం ● రాహుల్ గాంధీ షాకింగ్ కామెంట్స్

న్యూఢిల్లీ : పార్లమెంట్ భవనంలోకి తాజాగా నలుగురు చొరబడి స్మోక్ గ్యాస్‌తో కలకలం సృష్టించారు. ఏకంగా లోక్ సభ గ్యాలరీ నుంచి సభలోకి దూకి బెంచీలపై పరుగులు పెట్టారు. దీనితో దేశవ్యాప్తంగా ఆ దృశ్యాలు చూసిన వారంతా షాక్‌కు గురయ్యారు. అత్యంత పటిష్ఠమైన భద్రత కలిగిన పార్లమెంట్ భవనంలో జరిగిన ఆ చొరబాటు ఘటన తాజా భవనం భద్రతపై సైతం అనుమానాలు రేకెత్తించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆ ఘటనపై భిన్నంగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాల వల్లే పార్లమెంట్ భద్రత ఉల్లంఘన జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం దీని వెనుక ఉన్న కారణమని రాహుల్ ఆరోపించారు. మోడీ విధానాల వల్ల దేశంలోని పౌరులకు ఉపాధి లభించడం లేదని, నిరుద్యోగమే పార్లమెంట్ భద్రత ఉల్లంఘనకు కారణమని రాహుల్ విమర్శించారు. భారతీయ జనాభా ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగమని రాహుల్ గాంధీ చెప్పారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల ఏర్పడిన నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పార్లమెంట్ భద్రత ఉల్లంఘనకు కారణమని రాహుల్ గాంధీ అన్నారు. భద్రత ఉల్లంఘనలపై కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా మీడియాతో మాత్రమే మాట్లాడతారని, కానీ సభలో మాత్రం దీనిపై ప్రకటన చేయరని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ భద్రత ఉల్లంఘనను రాజకీయం చేస్తున్నాయని షా చేసిన వాదనపై అడిగిన ప్రశ్నకు ఖర్గే ఈ సమాధానం ఇచ్చారు. అమిత్ షా కాంగ్రెస్ పేరు ప్రస్తావిస్తూ వోట్లు అడుగుతాడని, నెహ్రూ, గాంధీజీ పేర్లను దుర్వినియోగం చేయడం ద్వారా వోట్లు రాబట్టుకుంటాడని ఖర్గే ఆరోపించారు.



2001 పార్లమెంట్ దాడి జరిగి 22వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 13న జరిగిన పార్లమెంట్ భద్రత ఉల్లంఘనపై కేంద్రం, ప్రతిపక్షాలు వాగ్వాదానికి దిగాయి. ఆ కేసులో నిందితులుగా ఉన్న ఆరుగురిలో ఇద్దరికి విజిటర్స్ పాస్‌లు బిజెపి ఎంపి ప్రతిప్ సింహా పేరు మీద జారీ చేయడంతో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు బీజేపీని తప్పు పట్టాయి. మరొక వైపు పార్లమెంట్ భవనంలోకి చొరబాటు ఘటనకు కీలక సూత్రధారిగా భావిస్తున్న లలిత్ ఝా గురువారం రాత్రి పోలీసులకు లొంగిపోయాడు. అలాగే పార్లమెంట్‌లోకి చొరబడిన ఇద్దరు సహా మొత్తం నలుగురు నిందితులను గురువారం ఏడు రోజుల పోలీసు కస్టడీకి పంపారు. శుక్రవారం ఇదే తరహాలో లలిత్‌ను కూడా కస్టడీకి పంపారు. మరొక నిందితుడు మహేష్ కుమావత్‌ను శనివారం అదుపులోకి తీసుకున్నారు.

### పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘనపై
## విచారణకు రెండు కమిటీలు

● త్వరితగతిని విచారణ జరిపి నివేదిక అందజేస్తాయి ● 13 నాటి ఘటనపై త్వరలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ● ఎంపీలకు కీలక లేఖ రాసిన లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా



న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘనపై లోక్‌సభ స్పీకర్ ఓమ్‌బిర్లా శనివారం ఎంపీలు అందరికీ లేఖ రాశారు. ఈ నెల 13న జరిగిన ఘటనపై లోక్‌సభ స్పీకర్ విచారం, ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీలు సూచించిన అన్ని అంశాలపై తక్షణమే చర్యలు తీసుకున్నామని ఓమ్ బిర్లా తెలియజేశారు. పార్లమెంట్ భద్రత ఉల్లంఘనపై క్షుణ్ణంగా విచారణ జరిపేందుకు రెండు కమిటీలు ఏర్పాటు చేశామని, అవి త్వరితగతిన విచారణ జరిపి నివేదికను అందజేస్తాయని స్పీకర్ తెలిపారు. 13 నాటి ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ త్వరలో నివేదిక ఇస్తుందని ఆయన తెలిపారు. పార్లమెంటరీ సముదాయంలో భద్రతకు సంబంధించి రెండవ ఉన్నత స్థాయి కమిటీ పలు సూచనలు చేయనున్నది. ఇటీవల సభ నుంచి ఎంపీల సస్పెన్షన్‌కు, 13 నాటి భద్రత లోపానికి మధ్య ఎటువంటి సంబంధమూ లేదని స్పీకర్ తన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికీ, కొంత మంది ఎంపీలు, పార్టీలు దానిని ఏకం చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించే సమయంలో ఈ నియమాలు తీసుకోనున్నట్లు ఓమ్ బిర్లా తెలిపారు. ఎంపీల సస్పెన్షన్ కేవలం పార్లమెంటరీ నిబంధనలకు లోబడి మాత్రమేనని, 13 నాటి ఘటనతో ఎటువంటి సంబంధమూ లేదని స్పీకర్ ఎంపీలకు రాసిన లేఖలో స్పష్టం చేశారు. కొత్త పార్లమెంట్ భవనంలోకి అడుగుపెట్టే సమయంలో అందరూ కలసి ప్లకార్డులు, బ్యానర్లను పార్లమెంటు లోపలికి తీసుకురావద్దని, సభలో రచ్చ చేయకూడదని స్పీకర్ సూచించారు.

**పార్లమెంట్‌లో గందరగోళం కారణంగా ప్రజలు కోపంగా ఉన్నారు : ఓమ్ బిర్లా**

సభా కార్యకలాపాల సమయంలో గందరగోళం, అటువంటి ప్రవర్తన మొత్తం దేశ ప్రజలను అసంతృప్తికి గురి చేస్తోందని, అందుకే కొత్త పార్లమెంట్ భవనంలో అత్యున్నత ప్రమాణాలు, మర్యాదలు నెలకొల్పాలని తాము ఏకగ్రీవంగా చెప్పామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సభ గౌరవాన్ని, ప్రతిష్ఠను కాపాడేందుకు ఎంపీలను సస్పెండ్ చేస్తూ సభ కఠిన నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఆయన వివరించారు. ఈ నిర్ణయానికి తాను కూడా చాలా బాధ పడ్డానని స్పీకర్ తెలిపారు. అయితే, భవిష్యత్తులో సభ్యులు అందరూ సభ గౌరవాన్ని పాటిస్తారని, ఎంపీలు అందరి నుంచి ఇది ఆశిస్తున్నానని ఓమ్ బిర్లా లేఖలో పేర్కొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర దేశం నలుమూలలకూ చేరాలి

● ప్రధాని మోడీ పిలుపు ● అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా చేపట్టిన మోడీ గ్యారెంటీ వెహికల్ ● ఇటీవల ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాల్లో వికసిత్ యాత్ర ● జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని ● లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన మోడీ

న్యూఢిల్లీ : అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లబ్ధిదారులతో ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖీ సంభాషించారు. 'మోడీ గ్యారెంటీ వెహికల్" దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో 'వికాస్ సంకల్ప్ యాత్ర'ను మోడీ జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్ సంకల్ప్‌ను ప్రమోట్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా చేపట్టిన మోడీ గ్యారెంటీ వెహికల్ దేశంలోని ప్రతి ప్రాంతానికి చేరాలని తాము కృతనిశ్చయంతో ఉన్నట్లు ప్రధాని ఈ సందర్భంగా చెప్పారు. కేవలం నెల రోజుల్లోనే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర వేలాది గ్రామాలు, 1500 నగరాలకు చేరినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి చెందిన భారత్ సాధనలో మన నగరాలు కీలక భూమిక పోషిస్తున్నాయని ప్రధాని చెప్పారు. స్వాతంత్ర్యానంతరం చాలా కాలం వరకు కొన్ని పెద్ద నగరాలు మాత్రమే అభివృద్ధిని చూరగొన్నాయని, ఈరోజు టైర్–2, 3 నగరాలపై కూడా తాము దృష్టి సారించామని మోడీ చెప్పారు. అమృత్ మిషన్ లేదా స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా చిన్న నగరాల్లో సైతం కనీస వసతులను మెరుగుపరుస్తున్నామని, నీటి సరఫరా, డ్రెయినేజ్, మురుగునీరు సిస్టమ్, ట్రాఫిక్ సిస్టమ్, సీసీటీవీ నెట్‌వర్క్ నిరంతరంగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని ఆయన తెలియజేశారు. స్వచ్ఛత, పబ్లిక్ టాయిలెట్లు, ఎల్‌ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా సులభతర వాణిజ్యం సాధ్యమై జీవన విధానం సులభతరం అవుతుందని ఆయన చెప్పారు. తమ ప్రభుత్వం పేదలు, రైతులు, చిన్న వ్యాపారాలు, సమాజంలోని ఇతర వర్గాలకు అండగా నిలుస్తోందని మోడీ తెలిపారు.



కాగా, శనివారం ఐదు రాష్ట్రాల్లో మోడీ ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు, కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్దిష్ట కాలవ్యవధిలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులు అందరికీ చేరాలనే సంకల్పంతో వికసిత్ సంకల్ప్ యాత్రను కేంద్రం దేశవ్యాప్తంగా చేపడుతోంది.

## ప్రపంచంలోనే అతి పెద్ద వజ్రాల వ్యాపార కేంద్రాన్ని ప్రారంభించనున్న ప్రధాని మోడీ

● భారత్‌లో వజ్రాల వ్యాపారానికి కేంద్రంగా ఉన్న సూరత్ ● నిత్యం వేల కోట్ల వ్యాపారం ● 35 ఎకరాల స్థలంలో భారీ భవన సముదాయం ● ఈ భవనంలో 4,500 కార్యాలయాల ఏర్పాటు



సూరత్ : గుజరాత్‌లోని సూరత్ నగరం వజ్రాల వ్యాపారానికి పెట్టింది పేరన్నది విదితమే. సూరత్ నుంచి అనేక దేశాలకు వజ్రాల ఎగుమతి జరుగుతుంది. నిత్యం వేల కోట్ల రూపాయల్లో వ్యాపారం జరుగుతుంటుంది. ఈ నేపథ్యంలో, సూరత్‌లో 35 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతి పెద్ద వజ్రాల వ్యాపార కేంద్రాన్ని నిర్మించారు. ఈ భారీ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ మహా భవన సముదాయంలో 4,500 కార్యాలయాలు ఏర్పాటు చేశారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు సంవత్సరాల సమయం పట్టింది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్‌లో ఉన్న డైమండ్ ట్రేడింగ్ సెంటర్ అతి పెద్ద వజ్రాల వ్యాపార కేంద్రంగా ఉంది. ఇప్పుడు సూరత్ డైమండ్ బోర్స్ సెంటర్ ఇజ్రాయెల్ వజ్రాల కేంద్రాన్ని అధిగమించింది. దాదాపు 65 వేల మంది వజ్రాల నిపుణులు ఈ భవనం నుంచి కార్యకలాపాలు సాగించనున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎక్కడ?



● నా ఇళ్లు అమ్మి కట్టిస్తానని చెప్పిన కేసీఆర్ ● నేటికీ వరద నీటిలోనే జనం ఇళ్లు ● కేసీఆర్ మాట తప్పకుంటే ఈ పరిస్థితి వచ్చేదా ● ప్రగతి భవన్‌లోకి రానివ్వలేదని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారని వివరణ ● బీఆర్ఎస్ వైఖరి మార్చుకోకుంటే ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచుతారని వ్యాఖ్య ● ప్రగతి భవన్ ముందు ఇనుప కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు చేరువ చేశామన్న సీఎం ● తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినవారు ప్రతిపక్షంలో కూర్చున్నారు ● పేద రైతులకు ఎకరాకు రూ.1960 రాగా, కేసీఆర్ ఫామ్ హౌస్ వడ్లు బంగారమా? ● రూ.4,250కు ఎలా కొనిపించారు? ● కాదంటే చెప్పండి విచారణ కమిటీ వేస్తాం ● కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అలంపూర్ ప్రాంతంలో వరద నీటిలో ఇళ్లు నష్టపోయిన సందర్భంలో.. ప్రతిపక్ష నేత కేసీఆర్ వచ్చి.. మీకు న్యాయం చేస్తానని, అవసరమైతే నంది నగర్‌లోని తన ఇంటిని అమ్మి అయినా మీకు ఇళ్లు కట్టిస్తానని చెప్పారని.. మీ ఇల్లు అవసరం లేదు.. కానీ వారికి ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తే మీకు (కేసీఆర్) ఇక్కడ (ముఖ్యమంత్రి స్థానంలో) నిలబడి మాట్లాడే అవకాశం వచ్చేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం శాసన సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తనకు ప్రగతి భవన్‌లోకి ప్రవేశం కల్పించలేదని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారని శాసన సభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమం సమయంలో తెలంగాణ కోసం రాజీనామా చేసిన మాజీ డీఎస్పీ నళినిని పిలిపించి ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు? అని సీఎం రేవంత్ రెడ్డి శాసన సభలో మండిపడ్డారు. సభలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుతో ప్రజలు వారిని ఓడించారని, ఇంకా వారు వైఖరిని మార్చుకోకుంటే ప్రజలు వారిని ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆశలను నీరుగార్చిందన్నారు. ఎంతోమంది సీనియర్లు ఉన్నా... వారిని బీఆర్ఎస్ పట్టించుకోలేదని.. కొడుకు, అల్లుడు, కూతురుకు పదవులు కట్టబెట్టారన్నారు. అందుకే ప్రజలు కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారని వ్యాఖ్యానించారు. ప్రగతి భవన్ ముందు ఉన్న ఇనుపకంచెలను బద్దలు కొట్టి ప్రజలకు చేరువ చేసిన ప్రభుత్వం తమదే అన్నారు. ప్రగతి భవన్ ముందు తాను గంటలపాటు నిలుచుకున్నా అనుమతించలేదని గద్దరన్న చెప్పారని గుర్తు చేసుకున్నారు. రైతులు సహా ఎవరికీ ఏమీ చేయలేదన్నారు. ఇవన్నీ గ్రహించే ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినవారు అక్కడ (ప్రతిపక్షంలో) కూర్చున్నారని విమర్శించారు. నాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ రెడ్డిల సభ్యత్వాలను అన్యాయంగా రద్దు చేశారని ధ్వజమెత్తారు. ఇలాంటి ఘటనలను తెలంగాణ ప్రజలు మరిచిపోలేదన్నారు. తాము ఇచ్చిన హామీలలో రెండింటిని నెరవేర్చామని, మిగతా వాటిని త్వరలో నెరవేరుస్తామని స్పష్టం చేశారు. హామీలకు చట్టబద్ధత కల్పించి.. సభ ద్వారా అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమరవీరుల కుటుంబాలకు భరోసా ఇవ్వలేదని మండిపడ్డారు. అమరుల కుటుంబాలకు ఒక్కరికీ భరోసా ఇవ్వలేదన్నారు. పార్టీ ఫిరాయించిన వారికి కండువా కప్పగానే పదవులు ఇచ్చారని ఆరోపించారు. అమరుల కుటుంబాలకు ఎలాంటి పదవులు ఇవ్వలేదన్నారు. తెలంగాణ కోసం రాజీనామా చేసిన నళినిని పిలిచి ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రజలు కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలనే కనీస ఆలోచన వారికి లేదన్నారు. కాళేశ్వరం నుంచి కోటి ఎకరాలకు నిజంగానే సాగునీరు ఇస్తే కనుక మోటార్లు తగ్గాలి కానీ.. ఎందుకు పెరిగాయి? అని ప్రశ్నించారు. తెలంగాణ మాజీ సీఎం కుటుంబ సభ్యులపై ఉన్న కేసులు ఎన్ని? తెలంగాణ ఉద్యమకారులపై కేసులను సమీక్షించారా? అని నిలదీశారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పండిన వడ్లకు క్వింటాలుకు రూ.4250 ఇస్తే... పేద రైతులకు క్వింటాల్‌కు రూ.1960 మాత్రమే ఇచ్చారని, దీనిపై అవసరమైతే విచారణకు సిద్ధమని సవాల్ చేశారు. తొలుత వరి భేష్ అని.. ఆ తర్వాత వరి వేస్తే ఉరి అని రైతులను గందరగోళపరిచారన్నారు. వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ తన ఫామ్ హౌస్‌లో అదే వరి ఎలా వేశారు? అని ప్రశ్నించరు. ఇందిరమ్మ రాజ్యం అంటే రైతు రుణమాఫీ... ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ప్రభుత్వమని రేవంత్ వ్యాఖ్యానించారు. తాము ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీలో బీఆర్ఎస్ పాత్ర లేదా? అని ప్రశ్నించారు. కాగా రేవంత్ మాట్లాడుతుండగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పదేపదే అడ్డు తగిలారు

గత ప్రభుత్వాల పాపాలకు నేటి ప్రతిపక్ష నేతలదే బాధ్యత :

గత పాలన గురించి ప్రతిపక్ష సభ్యులు పదే పదే మాట్లాడుతున్నారు.. అప్పటి ప్రభుత్వంలో మీదే ప్రధాన భాగస్వామ్యం. ఆ పాపాలకు సంపూర్ణ బాధ్యత మీదే అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతలపై మండిపడ్డారు. మాట్లాడితే గత పాలనలో అలా జరిగింది ఇలా జరిగిందని విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. మాజీ సీఎం కేసీఆర్‌కు రాజకీయంగా అవకాశాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, పార్టీ యూవజన సంఘం వైస్ ప్రెసిడెంట్ గా, ఆ తర్వాత ఎంపీగా, మంత్రిగా ఆయనను గౌరవించిందని గుర్తుచేశారు. ఆయన కుటుంబానికి చెందిన మరో వ్యక్తిని (హరీశ్ రావును ఉద్దేశిస్తూ) ఎమ్మెల్యేగా గెలవకున్నా మంత్రిగా చేసి ఆపై ఎమ్మెల్యేగా గెలిచేందుకు సహకరించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. గత పాలనలో పాపాలు జరిగాయంటున్నారు.. నిజంగానే పాపాలు జరిగి ఉంటే అప్పట్లో అధికారంలో భాగస్వాములుగా ఉన్నది మీరే కాబట్టి వాటికి సంపూర్ణ బాధ్యత కూడా మీదేనని కేటీఆర్ ఆరోపణలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఇప్పుడు పాలక పక్షంలో ఉన్న నేతల కంటే ప్రతిపక్ష సభ్యులే గత ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. పోతిరెడ్డి పాడుకు గండి పెట్టి నీళ్లు తరలించినపుడు ఇక్కడ ఇప్పుడున్న ప్రతిపక్ష నేతలు ఎవ్వరూ మాట్లాడలేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కీర్తిశేషులు నాయిని నర్సింహారావు అప్పట్లో కడప ఇంచార్జిగా ఉన్నారని చెప్పారు. అయితే, పోతిరెడ్డిపాడు విషయంలో కొట్లాడింది మాత్రం కీర్తిశేషులు పి.జనార్ధన్ రెడ్డి అని వివరించారు. తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరగనీయొద్దని, కృష్ణా జలాల్లో మా వాటా నీళ్లు మాకు ఇవ్వాల్సిందేనని పీజేఆర్ సొంత పార్టీపై, సొంత ప్రభుత్వంపై కొట్లాడారని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ఏం చేసింది.. ఆర్థిక విధ్వంసం ఎలా జరిగింది, పదేళ్ల పాలనలో చేసిన వ్యవహారాలపై సంపూర్ణంగా చర్చిద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మీకు మనసుంటే.. తెలంగాణ అభివృాఎద్ధిని నిజంగా కోరుకుంటే మా పాలనకు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ చదివిన గవర్నర్ ప్రసంగానికి అభినందలు తెలపాలని అన్నారు. లేదు మేము ఇలాగే ఉంటామని అంటే పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడయంటూ రేవంత్ రెడ్డి ప్రతిపక్ష సభ్యులను ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ కు సంబంధించి సహేతుకమైన సలహాలు సూచనలు ఎవరు ఇచ్చినా స్వీకరిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలను గౌరవించే సంప్రదాయం కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆ సంప్రదాయాన్ని తమ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు

### పాతబస్తీ అభివృద్ధిపై
## సీఎం రేవంత్‌కు అక్బరుద్దీన్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అసెంబ్లీలో పాతబస్తీ అభివృద్ధిపై మాట్లాడారు. శాసన సభలో ఆయన మాట్లాడుతూ... పాతబస్తీ అభివృద్ధిపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించాలని కోరారు. పాతబస్తీ అభివృద్ధి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇమామ్‌లకు ఇప్పుడు రూ.12వేలు ఇస్తున్నారని, ఇక నుంచి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మదర్సా బోర్డును కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ ఒక్క ముస్లిం అభ్యర్థిని గెలిపించలేకపోయాయని, ఈ రెండు పార్టీలు ముస్లింల అభివృాఎద్ధికి సహకరించడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ముస్లింలు దగ్గరగా ఉండటానికి వైఎస్ఆర్ మాత్రమే కారణమన్నారు. ఆయన హయాంలో మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న షాదీ ముబారక్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరింటచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. పాతబస్తీలో రోడ్ల వెడల్పు పనులు పెండింగ్‌లో ఉన్నాయని, అభివృద్ధిపై సీఎం దృష్టి సారించాలన్నారు. డీఎస్సీలో ఉర్దూ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

### మహిళా రిజర్వేషన్ బిల్లు సెన్సస్
## తరువాతే అమలులోకి

● వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ ● మహిళా కోటా బిల్లు కోసం ప్రధాని ఎనలేని కృషి ● నిర్మలా సీతారామన్ వెల్లడి



బెంగళూరు : మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2024 జనాభా లెక్కల తరువాత మహిళ రిజర్వేషన్ బిల్లు అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి చెప్పారు. దక్షిణ కన్నడ జిల్లాలో శుక్రవారం రాణి అబ్బక్క స్మారక తపాలా బిళ్లను కేంద్ర మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. జాతి నిర్మాణంలో మహిళల పాత్ర గణనీయమైనదని ప్రధాని భావిస్తుంటారని, మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దానికి వాస్తవ రూపం కల్పించారని మంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించనున్నారు. గత సెప్టెంబర్‌లో ఈ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించగా, సెప్టెంబర్ 29న దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు.

రాణి అబ్బక్క సాహసం నిరుపమానం

పోర్చుగీసు వారికి ఎదురొడ్డి నిలిచిన వీరవనిత రాణి అబ్బక్క అని, 16వ శతాబ్దానికి చెందిన ధీర వనిత అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సామ్రాజ్యవాద శక్తులతో పోరాడిన ఎందరో వెలుగులోకి రాని వీరుల చరిత్రను డాక్యుమెంటేషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. మహిళా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై మూడు పుస్తకాలు తెచ్చేందుకు 'అమర్ చిత్ర కథ'తో కేంద్ర సాంస్కృతిక సంస్థ ఒప్పందం చేసుకుందని తెలిపారు. కోస్టర్ కర్నాటకలో రాణి అబ్బక్క పేరుతో సైనిక్ స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్న ఆశాభావాన్ని నిర్మలా సీతారామన్ వ్యక్తం చేశారు.

## ఆహారం కల్తీలో తొలి స్థానంలో నిలచిన హైదరాబాద్

● నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలో వెల్లడి ● 2022లో దేశవ్యాప్తంగా 291 కల్తీ ఆహారం కేసుల నమోదు ● హైదరాబాద్‌లో 246 కల్తీ ఆహారం కేసులు



న్యూఢిల్లీ : ఆహార కల్తీలో హైదరాబాద్ యావత్ దేశంలో తొలి స్థానంలో నిలిచింది. నగరంలో ఆహార కల్తీ అధికంగా ఉందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్‌బీ) తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడైంది. 2022లో దేశవ్యాప్తంగా 19 నగరాల్లో 291 కల్తీ ఆహారం కేసులు నమోదు కాగా ఒక్క హైదరాబాద్‌లోనే 246 కేసులు బయట పడ్డాయి. దేశవ్యాప్తంగా నమోదైన కేసుల్లో హైదరాబాద్ వాటా 84 శాతంగా ఉందని ఎన్సీఆర్‌బీ గణాంకాలు చెబుతున్నాయి. కాగా, ఈ కేసుల్లో నిందితులపై ఐపీసీలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
17 డిసెంబర్ 2023




## విద్యా రంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ : ఆనం అరుణమ్మ

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముఖ్యమంత్రి ఆదేశాలు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సూచనలతో, జిల్లా ప్రత్యేక అధికారులు హరికిరణ్, చక్రధర్ బాబు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి నాయకత్వంతో జిల్లా యంత్రాంగం పటిష్టంగా సమర్ధవంతంగా పనిచేయడం జరిగిందని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతున్నట్లు ఆమె అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా రంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమాజంలో ఉన్న పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అనేక సంస్కర ణలను తీసుకురావడం జరిగిదన్నారు. అందులో బాగంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా నా వంతు కృాషితో ఎంపిపి, జడ్పిటిసి సభ్యుల సహకారంతో ఈ సంవత్సరం 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విజయదీపికను ప్రచురించి, విద్యార్థులకు అందచేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, జిల్లా విద్యాశాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పశు సంవర్ధక శాఖ, చేనేత మరియు జౌళి శాఖ, జిల్లా ఖాదీ బోర్డు శాఖ తదితర శాఖలకు సంబంధించిన అజెండా అంశాలపై ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు అనేక సమస్యలను ప్రస్తావించడం జరిగింది. పంచాయతీ రాజ్ శాఖలో బిల్స్ పెండింగ్లో వున్న అంశాన్ని మర్రిపాడు జడ్పిటిసి సభ్యులు ప్రస్తావించగా, సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ స్థాయిలోనే బిల్స్ సిద్ధం చేయాలని, ఆ మేరకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ ని ఆదేశించారు.

# కాళేశ్వరంపై విచారణ

**● టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచన మేరకు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తాం ● నిర్మించిన మూడేళ్లలోనే మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది ● బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం ● శాసనమండలిలో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో లక్ష కోట్లతో నిర్మించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కాళేశ్వరం ఎత్తిపోతలపై విచారణకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచన మేరకు సిట్టింగ్ జడ్జితో విచారణతో జరిపించి, ఇందుకు బాధ్యులు అందరిపై తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ కుంగిపోయింది, అన్నారం పగిలిపోయింది. కళ్ల ముందు సజీవ సాక్ష్యంగా ప్రాజెక్టు కనిపిస్తుందన్నారు. ఇసుక మీద బ్యారేజీలు కట్టే టెక్నాలజీ భూమిపై ఎక్కడ ఉందో అర్థం కావడం లేదంటూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. గతంలో కాంగ్రెస్ నాగార్జున సాగర్, జూరాల, శ్రీశైలం, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులు కట్టాము. దశాబ్దాలుగా అన్ని ప్రకృాఎతి వైపరీత్యాలను ఎదుర్కొని మా పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఆ ప్రాజెక్టులు నిలిచాయన్నారు. కట్టిన మూడేళ్లలోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది, అన్నారం పగిలిపోయిందన్నారు. సభా సమావేశాలు పూర్తయ్యాక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బస్సులలో కాళేశ్వరం ప్రాజెక్టు పర్యటనకు తీసుకెళ్తామన్నారు. ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయింది, దాని వైఫల్యాలు, తరువాత చేయాల్సిన దానిపై సభ్యుల అభిప్రాయాలను తీసుకుంటామని రేవంత్ చెబుతుండగా విచారణ చేయించాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచనను స్వాగతిస్తూ సిట్టింగ్ జడ్జితో విచారణ చేపిస్తామన్నారు.




### సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కవిత అసహనం

సీఎం రేవంత్ రెడ్డి పదే పదే కాళేశ్వరం ప్రాజెక్టు మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్సీ కవిత అసహనం వ్యక్తం చేశారు. మేడిగడ్డ, అన్నారంలో ఘోరం జరిగిందని చెప్పడం సబబు కాదన్నారు. వారు ప్రభుత్వంలో ఉన్నారు. టెక్నికల్ టీమ్ ను తీసుకెళ్లి ప్రాజెక్టు మీద విచారణ చేపట్టేందుకు తమకు ఏ అభ్యంతరం లేదన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్దకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకెళ్లి చూపించేందుకు అది టూరిస్ట్ స్పాట్ కాదన్నారు. బీఆర్ఎస్ చేసిన ప్రగతిని చూపెట్టేందుకు కచ్చితంగా తీసుకెళ్లాం. ఈరోజు తప్పు జరిగింది అంటే. నిపుణులతో పర్యవేక్షణ చేయించి పూర్తి నివేదికలు తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సభలో అన్ని పార్టీల సభ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తే ప్రాజెక్టుపై విచారణకు ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. కానీ ప్రజా ప్రయోజనకరమైన ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, వైఫల్యాలపై మాత్రం కచ్చితంగా విచారణ జరగాలన్నారు.

### నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేవనెత్తిన అంశం. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పి గత ప్రభుత్వం అమలు చేయలేదు. తన పాదయాత్ర సమయంలోనూ ఈ సమస్య దృాఎష్టికి వచ్చిందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అధికారులు, మంత్రులతో కమిటీలు ఏర్పాటు చేసి వచ్చిన నివేదిక ఆధారంగా చక్కెర ఫ్యాక్టరీని తిరిగి వునరుద్ధరిస్తామని శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎంఐఎం సభ్యులు ప్రభుత్వం దృాఎష్టికి తీసుకొచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం అన్నారు. కొందరు మిమ్మల్ని కౌగిలించుకుని నకిలీ చెక్కులు అందించి మోసం చేస్తారు జాగ్రత్తగా ఉండాలన్నారు. మైనారిటీ శాఖకు సంబంధించిన వ్యవహారాలు చూసేందుకు ఓ అధికారిని నియమిస్తామని చెప్పారు.

# రిజర్వేషన్లు 42 శాతానికి పెంచండి

**● బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి ● జన గణనలో కులగణన చేపట్టాలి ● ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ● ముఖ్యమంత్రిని కోరిన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీని విజయ పధాన నడిపించి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా అసెంబ్లిలో జాతీయ బీసీ సంఘ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కలిసి అభినందనలు తెలియచేయడం జరిగింది. గ్రెస్ పార్టీ బీసీలకు మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు తొందరగా, ముఖ్యంగా పంచాయతీరాజ్ రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతం కు పెంచాలని, విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లను 25 శాతం నుంచి 52శాతంకు పెంచాలని జనాభా గణాల్లో కులగణన చేపట్టాలని ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యానికి వునరుద్ధరించి, ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన బి.సి డిమాండ్లను అమలు చేయాలని అసెంబ్లి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కలిసి కోరడం జరిగింది. ఈ బృందంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాజేందర్, అనంతయ్య, నీల వెంకటేష్, భూపేష్ సాగర్, పి. సుధాకర్, వేముల రామకృష్ణ, పృథ్వీ గౌడ్, నరసింహ గౌడ, గుజ్జ కృష్ణ యాదవ్, కృష్ణ మూర్తి, శివ కృష్ణ, శివ, మల్లేష్ తదితర బి.సి నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా బీసీల17 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీఎం రేవంత్కు అందజేశారు.


ఈ క్రింది డిమాండ్లను పరిష్కరించాలని పరిష్కరించాలని కోరారు.

డిమాండ్లు :


1. కులాల వారీగా జనాభా లెక్కలు తీసి పంచాయితీ రాజ్ , సర్పంచ్ ఎన్నికలలో బి.సి రిజర్వేషన్లను 20 నుంచి ఎన్నికల వాగ్దానం ప్రకారం 42 శాతం కు పెంచాలి.
2. ఎన్నికల వాగ్దానం ప్రకారం విద్యా ఉద్యోగాల రిజర్వేషన్లు 50 శాతంకు పెంచాలి.
3. క్రిమిలేయర్ ను ఎట్టి వేయాలి.
4. బీ.సి బంధు ప్రవేశపెట్టి 10 లక్షల రు!! ఇవ్వాలి. బీ.సి. బంధు పథకం ప్రవేశ పెట్టాలని కోరారు.
5. ఇంజనీరింగ్/ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/డిగ్రీ/ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును వునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎస్.టి/ఎస్.సి/మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి/ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.
6. విదేశ విద్య స్టైఫండ్ స్కీమ్ క్రింద అర్హులందరికీ స్టై ఫండు ఇవ్వడానికి దీని బడ్జెట్ 60 కోట్ల నుంచి 300 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము.
7. ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కు రెండు బి.సి గురుకుల పాటశాలలు మంజూరు చేయాలి.
8. పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్ ను పెంచాలి.
9. బీసీ గురుకుల పాఠశాలలకు పెద్ద ఎత్తున డిమాండ్ యున్నందున అదనంగా 119 బీసీ గురుకులాల మంజూరు చేయాలి.
10. ధరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి గురుకుల సీట్లు ఇవ్వాలి.
11. ముఖ్యమంత్రి బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వడం కోసం కొత్తగా 271 బీసీగురుకుల పాఠశాలలో మంజూరు చేశారు. అన్ని గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. భవనాలు, సరైన వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆశించిన విద్యా ప్రమాణాలు - లక్ష్యాలు నెరవేరడం లేదు.కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులు ఈ పద్దు క్రింద భవనాల నిర్మాణ కోసం ఇస్తుంది. కావున దశలవారీగా గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణం చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం క్రింద 400 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.
12. రాష్ట్రంలో 290 కాలేజీ హాస్టళ్ళు 295 బి.సి గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నాయి. అన్ని కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. హాస్టళ్లలో ఇంజనీరింగ్/మెడిసిన్/డిగ్రీ/ఫార్మసీ/ఎంబీఏ/ఎంసీఏ/పీజీ కోర్సులు/డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వీరికి మంచి సౌకర్యాలు కల్పిస్తే బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలలో సెలెక్ట్ అవుతారు. పైగా అద్దె భవనాలకు ఏటా కోట్ల రూపాయల అద్దెలు చెల్లిస్తున్నారు.
13. బి.సి స్టడీ సర్కిల్ కు 200 కోట్లు కేటాయించాలి. కోచింగ్ పద్ధతులు మార్చాలి. అర్హులందరికీ ్రా, పోలీస్, , గ్రూప్-1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటి పరిక్షలకు కోచింగ్ ఇవ్వాలి.
14. 12 బి.సి కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 2 వేల కోట్లు కేటాయించాలి.
15. కులాంతర వివాహాలు చేసుకొనే బి.సి కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం 2 లక్షల 50 వేలకు పెంచాలి. //లకు పెంచారు. కాని బి.సి లకు పెంచలేదు.
16. బి.సి అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ.1000 నుంచి 10 వేలకు పెంచాలి.
17. బి.సి కాలేజి హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మని నెలకు 500 మంజూరు చేయాలి.

# అసెంబ్లీలో మాటల యుద్ధం

**● గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో రచ్చ ● రాష్ట్రాన్ని సంపదతో ఇస్తే అప్పులకుప్పగా మార్చారంటూ కేటీఆర్‌పై విరుచుకుపడిన భట్టి ● పదేళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని అధికార పక్షం మండిపాటు ● కొందరు ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి తెలియదని కేటీఆర్‌పై రేవంత్ విసుర్లు ● రేవంత్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారన్న హరీశ్‌రావు విమర్శలు ● సోనియాను బలిదేవత అన్నదెవరో ప్రజలకు తెలుసన్న కేటీఆర్ సెటైర్లు**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తెలంగాణ అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడివేడి చర్చ జరిగింది. నేడు సమావేశాలు ప్రారంభం కాగానే కేటీఆర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. కేటీఆర్ మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగం తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. మధ్యలోనే కల్పించుకున్న భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్.. 2014కు ముందు అన్యాయం జరిగిందనే తెలంగాణ కోసం కొట్లాడామన్నారు. ప్రసంగం మొదలుపెట్టీ పెట్టడంతోనే దాడి సరికాదని కేటీఆర్‌కు హితవు పలికారు. సంపదతో ఇచ్చిన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. బాగు చేయాల్సిన రాష్ట్రాన్ని ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షకోట్ల రూపాయలు వృథా చేశారని, పదేళ్లపాటు విధ్వంసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో స్వేచ్ఛ అనేదే లేకుండా చేశారని విమర్శించారు. తెలంగాణను రూ. 5 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని భట్టి మండిపడ్డారు. కల్పించుకున్న కేటీఆర్ పదేళ్ల బీఆర్ఎస్ పాలనను విధ్వంసం అంటే 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను ఏమనాలి? అని ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వానికి 3 నెలల సమయం ఇద్దామని కేసీఆర్ చెప్పారని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షమేనని పేర్కొన్నారు. పదవుల కోసం పెదాలు మూసిన చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. కొందరు ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి అంటే అర్థం తెలియట్లేదని ఎద్దేవా చేశారు. మనం ప్రయత్నించినా వారు తెలుసుకోరని అన్నారు. సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలని పేర్కొన్నారు. కేసీఆర్‌కు పదవులు ఇచ్చింది కాంగ్రెస్సేనని, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై పోరాడింది కాంగ్రెస్సేనని గుర్తు చేశారు. సీఎం ప్రసంగం మధ్యలో కలగజేసుకున్న హరీశ్‌రావు.. రేవంత్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. పోతిరెడ్డి ప్రాజెక్టును ఆపాలని కోరింది తామేనని, ఆరు కారణాలతో ఆ రోజు రాజీనామా చేశామని గుర్తు చేశారు. అప్పుడు ఒక్క పీజేఆర్ తప్ప ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా మాట్లాడలేదని అన్నారు. కాంగ్రెస్‌కు ఆ రోజు భిక్ష పెట్టింది తామేనని, తమతో పొత్తుపెట్టుకోవడం వల్లే నాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. సోనియాను బలిదేవత అన్నది ఎవరో అందరికీ తెలుసన్నారు. మేనిఫెస్టోలో హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలోని కోటిన్నర మంది మహిళలు రూ. 2,500 ఎప్పుడు వేస్తారా? అని ఎదురుచూస్తున్నారని అన్నారు.



## ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాజధాని అమరావతి విధ్వంసానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్పడి నాలుగేళ్లు అయిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు గుర్తుచేశారు. ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీని జగన్ కామెడీ రాష్ట్రంగా మార్చారు. ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారు. జగన్ టీమ్ అమరావతిని దోచేశారు. రాజధాని రైతులకు కౌలు ఇవ్వలేదు గానీ మూడు రాజధానులు ఎలా కడతారు? ప్రతిపక్ష నేతగా జగన్ ఆనాడు అమరావతిని స్వాగతించి అధికారం రాగానే మాట మార్చారు. అమరావతి, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న బ్రాండ్‌ను జగన్ పాడుచేశారు. తెదేపా అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణం జరిగి తీరుతుందని నక్కా ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి



కర్నూలు, సూర్య బ్యూరో ప్రతినిధి : వంద శాతం లబ్దిదారులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్‌ల శాఖ మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ తెలిపారు. కోడుమూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర కమ్యూనికేషన్‌ల శాఖ మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర కమ్యూనికేషన్‌ల శాఖ మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వంద శాతం లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నవంబర్ 25వ తేదీ నుంచి నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ యాత్ర జనవరి 26వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో జరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మంచి లబ్ధి చేకూరుతోందన్నారు..అర్హులై సంక్షేమ పథకాలు లబ్ధి పొందని వారు ఉండకూడదనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు..కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు జరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందించాలని ఆయన పేర్కొన్నారు.. గ్రామాల్లో ప్రతి ఇంటికి నీరు, విద్యుత్, రోడ్ల వంటి మౌలిక సౌకర్యాల కల్పన తో పాటు ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరిని నమోదు చేయడానికి గాను వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అనే కార్యక్రమాన్ని నవంబరు 25వ తేదిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కర్నూలు జిల్లాలో ఉన్న 484 గ్రామపంచాయతీలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని అయితే ఇప్పటివరకు ఈ కార్యక్రమాన్ని 149 గ్రామ పంచాయతీలలో నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేయడం జరిగిందన్నారు. ఇందులో అయ్ష్మన్ భారత్ పథకం ద్వారా 5లక్షల వరకు వారి ఆరోగ్యరక్ష భీమాను అందజేయడం జరుగుతుందన్నారు. జన్ ఔషధి దుకాణాలు ఏర్పాటు చేయడం ద్వారా పేదలకు నాణ్యమైన మందులు అందజేయడం జరుగుతుందన్నారు. పిఎం ఉజ్వల యోజన పథకం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న నిరుపేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ సదుపాయం, పిఎం అవాస్ యోజన ద్వారా నిరుపేదలకు పక్క ఇళ్లు, పిఎం కిసాన్ ద్వారా రైతులకు ఏడాదికి రూ.6వేలు ఆర్థిక సహాయం, మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమం ద్వారా బాలలకు, గర్భిణీ స్త్రీలకు రోగ నిరోధక శక్తి టీకాలు, హర్ ఘర్ కి జల్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు, పోషణ అభియాన్ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషక ఆహారం తదితర 17 రకాల ప్రధాన సంక్షేమ పథకాల ద్వారా దేశ ప్రజల విద్యా, వైద్యం, ఆరోగ్యం, రైతు, మహిళ, బాలబాలికల సంక్షేమ సాధన దిశగా పథకాలను అమలు పరుస్తున్న ప్రక్రియను వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా ప్రతి గ్రామ పంచాయతీలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కోడుమూరు గ్రామ పంచాయతీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరిగిందని, ముఖ్యంగా ఏదైనా పథకానికి లబ్ధి పొందడానికి అర్హత ఉండి లబ్ధి పొందని వారు ఉంటే వివిధ సంక్షేమ పథకాలు అందజేసే సంబంధిత శాఖల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వాటిలో రిజిస్టర్ చేసుకొని సంక్షేమ పథకాల లబ్ధి పొందవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## నాయకుడిని అర్థం చేసుకోవడంలో విఫలమవుతున్నారు

హైదరాబాద్ అభివృాఎద్ధిలో చంద్రబాబు పాత్ర చాలా ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. నాయకుడిని అర్థం చేసుకోవడంలో కార్యకర్తలు, ప్రజలు విఫలమవుతున్నారన్నారు. డీకోడింగ్ ద లీడర్ పుస్తకం చదివితే చంద్రబాబు అంటే ఏంటో తెలుస్తుందన్నారు. ఈరోజు నేను తెలుగుదేశం పార్టీలో ఉండొచ్చు. కానీ 15 ఏళ్లు చంద్రబాబుకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిని నేను. చంద్రబాబు అందరిలాంటి వ్యక్తి కాదు. మనం పక్క రాష్ట్రంతో పోటీ పడేందుకు చూస్తాం. కానీ ఆయన ప్రపంచంతో పోటీపడేందుకు చూస్తారు. అమరావతి ఆయన అనుకున్నట్టు నిర్మాణం జరిగితే ప్రపంచంలోనే అలాంటి మహానగరం మరొకటి ఉండదని బుద్ధప్రసాద్ అన్నారు.

## ఎస్‌బిఐ సేవలు అందరూ వినియోగించుకోండి



విజయవాడ,సూర్య బ్యూరో ప్రతినిధి : జాతీయ బ్యాంకింగ్ రంగంలో ఎస్ బి ఐ ప్రత్యేక స్థానం లో ఉందని యోతారతమ్యం లేకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) సేవలు అందరూ వినియోగించుకోవాలని వాగు సెంటర్ ఎస్ బి ఐ బ్రాంచి మేనేజర్ కలపాల ప్రేమ్ చంద్ పిలువునిచ్చారు. బ్యాంకులో సెయింట్ థామస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థిని విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థ పనితీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. మారుతున్న కాలానుగుణంగా బ్యాంకులు వినియోగదారుల శ్రేయస్సు కోసం,వారికి అందుబాటులో ఉండేలా సరళమైన మార్పులు చేర్పులు చేశామన్నారు. ముఖ్యంగా నేటి విద్యార్థులకు బ్యాంకులో ఖాతాలుండడం తప్పనిసరి అయిందన్నారు.ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల నుండి అందే స్టైఫైన్డ్ నేరుగా విద్యార్థుల ఖాతాలో జమ ఐయ్యేలా బ్యాంకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నాయని అందుకే అందరూ బ్యాంకుల్లో ఖాతాలు ఉండేలా చూడాలని ప్రేమ్ చంద్ తెలిపారు. కరెంట్ ఎకౌంటు, జీరో బ్యాలెన్స్ ఎకౌంటు తేడాలు వివరించారు. అలాగే చెక్కు బుక్ అంటే ఏమిటో దానివల్ల ఉపయోగాలు ఏమిటో వివరించారు. 50 మంది విద్యార్థిని విద్యార్థులకు జీరో బ్యాలెన్స్ బ్యాంకు ఖాతాలు ఓపెనింగ్ దరఖాస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎమ్ కలపాల ప్రేమ్ చంద్ తో పాటుగా సర్వీస్ మేనేజర్ శేషం శ్రీనివాస్, క్యాష్ ఇంచార్జి టి మెహర్ కుమార్, సీనియర్ అసోషియేట్ తలారి పవన్, బ్యాంకు సిబ్బంది, సెయింట్ థామస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు అధినేత లయన్ డాక్టరు రాజు దేవిడ్ బోధనా సిబ్బంది పాల్గొన్నారు.




# పగ్గాలు చేపట్టిన రాష్ట్రాధినేతలు

## మూడు రాష్ట్రాలలో సిఎంలుగా కమలనాధులు - మిజోరాంలో ముఖ్యమంత్రి పీఠంపై మాజీ ఐఏఎస్


**రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో భారతీయ జనతా పార్టీ ఘన విజయంతో . బుజ్జగింపులు, కుల రాజకీయాల రోజులు ముగిసిపోయాయని ఇవాళ ఫలితాలు రుజువు చేశాయని నవీన భారతం పనిచేసే ప్రభుత్వాలకే పట్టంకట్టిందని బిజేపి పెద్దలు హర్షాతిరేకాలు వ్యకతమవుతున్నాయి. అ క్రమంలో అటు మిజోరాంలోనూ ఎర్పడిన కొత్త ప్రభుత్వం కూడా దేశంలో సంచలనాలకు కారనమవుతోంది. నాలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల గురించి ఓ సారి పరికిస్తే.....**

### ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి



రాయ్‌పూర్‌లోని సైన్స్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా భాజపా నేత విష్ణు దేవ్ సాయి ప్రమాణ స్వీకారం చేశారు, 21 ఫిబ్రవరి 1964న జన్మించిన సాయి రాష్ట్రంలోని జష్‌పూర్ జిల్లాలోని బాగియా గ్రామంలో వ్యవసాయ కుటుంబం నుండి వచ్చారు. అతను 1990 కి ముందు తన రాజకీయ జీవితాన్ని తన గ్రామంలో ప్రారంభించాడు, అతను ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. ప్రముఖ వ్యక్తి, సాయి 2020 నుండి 2022 వరకు ఛత్తీస్‌గఢ్‌కు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. అతను మొదటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వంలో గనులు మరియు ఉక్కు శాఖకు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్‌సింగ్‌కు కూడా ఆయన సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. సాయి ఇటీవల ముగిసిన ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల 2023లో ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని కుంకూరి నుండి సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే యుడి మింజ్‌ని ఓడించడం ద్వారా గెలుపొందారు. 1999, 2004, 2009 మరియు 2014లో రాయ్‌గఢ్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. అంతకు ముందు, సాయి అవిభక్త మధ్యప్రదేశ్‌లోని తప్కారా నియోజకవర్గం నుంచి 1990 మరియు 1993లో వరుసగా రెండు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు.ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న అతని పబ్లిక్ రికార్డుల ప్రకారం, సాయి తన ఉన్నత మాధ్యమిక పాఠశాలను జష్‌పూర్‌లోని కుంకూరిలోని లయోలా హయ్యర్ సెకండరీ స్కూల్‌లో చదివాడు. శాసనసభ్యుడు ఎన్నికలకు ముందు తన మొత్తం ఆస్తుల విలువ రూ.2.16 కోట్లుగా ప్రకటించారు.

### రాజస్థాన్ సిఎం భజన్ లాల్ శర్మ



రాజస్థాన్ కొత్త ముఖ్యమంత్రిగా తొలిసారి భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎమ్మెల్యే భజన్ లాల్ శర్మ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. జైపూర్‌లోని రామ్‌నివాస్ బాగ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా ఆయనతో ప్రమాణం చేయించారు. ఇతర బీజేపీ నేతలు దియా కుమారి, ప్రేమ్ చంద్ బైర్వా ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర పార్టీ నేతలు హాజరయ్యారు. మంగళవారం జరిగిన %దీజీూ% లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో, పార్టీ కేంద్ర పరిశీలకులు రాజ్‌నాథ్ సింగ్, సరోజ్ పాండే మరియు వినోద్ తావ్డే సమక్షంలో మొదటిసారి ఎమ్మెల్యే అయిన భజన్ లాల్ శర్మను ముఖ్యమంత్రిగా నియమించినట్లు ప్రకటించారు భజన్ లాల్ శర్మ పుట్టిన తేదీ 15 డిసెంబర్ 1967, జన్మస్థలం అటారీ నద్‌బాయి, భరత్‌పూర్, ఎడ్యుకేషన్ ఎంఏ పొలిటికల్ సైన్స్, జీవిత భాగస్వామి గీతా శర్మ. హార్డ్‌కోర్ ఆర్ఎస్ఎస్ వ్యక్తిగా పరిగణించబడుతున్న శర్మ, బాబ్రీ మసీదు ఉన్న ప్రదేశంలో అయోధ్యలో రామ మందిరం కోసం జరిగిన ఆందోళనలో చురుకుగా పాల్గొన్నారు. 1992లో దీనికోసం జైలు జీవితం గడిపారు. అతను 27 సంవత్సరాల వయస్సులో ప్రారంభిం చి రెండుసార్లు గ్రామ సర్పంచ్ అయ్యాడు.అతను అఖిల భారతీ-య విద్యార్థి పరిషత్లో కూడా చేరాడు మరియు నబడి మరియు భరత్‌పూర్‌లలో సామాజిక కార్యక్రమాలను కూడా చేపట్టాడు. గత మూడు దశాబ్దాలుగా, శర్మ భారతీయ జనతా యువ మోర్చా మరియు పార్టీ సంస్థలో వివిధ పదవులను నిర్వహించారు. 1990 లో దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు శ్రీనగర్ వైపు కవాతు చేయడానికి జమ్మూలో గుమిగూడారు. శర్మ ఆ తర్వాత భారతీయ జనతా యువ మోర్చా బిజెపియొక్క యువజన విభాగంగా మారారు. మాతృ పార్టీ భరత్‌పూర్ జిల్లా కార్యదర్శిగా మరియు జిల్లా అధ్యక్షుడిగా మారడానికి ముందు అతను మూడుసార్లు బిజెఐఎం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నాడు.భరత్‌పూర్ నుండి బిజెపి రాజస్థాన్ ప్రధాన కార్యాలయానికి బయలుదేరి, శర్మ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాడు మరియు ఇప్పుడు రాష్ట్ర %దీజీూ%లో ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. జైపూర్‌లోని సంగనేర్ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యే అయిన భజన్ లాల్ శర్మ 48,081 ఓట్ల తేడాతో గెలుపొందారు. శర్మ భరత్‌పూర్‌కు చెందినవాడు, అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే అశోక్ లాహోటీకి టిక్కెట్ నిరాకరించడంతో సంగనేర్ నుండి టిక్కెట్ ఇవ్వబడింది. అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బిజెపి స్థావరాన్ని విస్తరించడంలో మరియు పార్టీ కార్యకర్తలను చురుకుగా ఉంచడంలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా భజన్ లాల్ శర్మ కీలక పాత్ర పోషించారు, ఇది రాష్ట్రంలో బిజెపి విజయానికి దారితీసింది.సంస్థాగత విషయాల విషయానికి వస్తే భజన్ లాల్ శర్మను పార్టీలో 'గో-టు మ్యాన్'గా పరిగణిస్తారు. అతని మొత్తం ప్రకటించిన ఆస్తులు రూ. 1.5 కోట్లు, ఇందులో రూ. 43.6 లక్షల చరాస్తులు మరియు రూ. కోటి స్థిరాస్తులు ఉన్నాయి.

### మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్



తెలివి ఎంత ఉందో..హిందూత్వ పునాదులుకూడా అంతే గట్టిగా ఉన్నాయి. కత్తులతో, డిగ్రీలతో మధ్యప్రదేశ్ భవితవ్యాన్ని మార్చేయడానికి వచ్చారు అక్కడి కొత్త ముఖ్యమంత్రి మోహన్ యాదవ్. అనూహ్యంగా సీఎం అయిన మోహన్ యాదవ్ .. 25 మార్చి 1965లో ఉజ్జయినిలో జన్మించారు. మోహన్ యాదవ్ బాగా చదువుకున్నవారు.రాష్ట్రంలోనే అత్యంత విద్యావంతులైన నాయకులలో ఒకరు. అతను బిఎస్సీ, ఎల్ఎల్‌బి, ఎంఏ పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ, పిహెచ్‌డి డిగ్రీ పట్టా అందుకున్నారు. ఆయనకు భార్య సీమా యాదవ్, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రాజకీయాల్లోకి రాకముందు లాయర్ వృత్తిలో ఉన్న మోహన్ యాదవ్‌కు ఆర్ఎస్ఎస్‌తో సుదీర్ఘ అనుబంధం ఉంది. . రాజకీయ వేత్తగా కూడా ఈయనకు మంచి అనుభవం ఉంది. మోహన్ యాదవ్ కు హిందూత్వం మీద నమ్మకం ఎక్కువ. ఆయన ఎడ్యుకేషన్ మినిస్టర్గా ఉన్నప్పుడు రామ్ చరిత్ మానస్ ను అండర్ గ్రాడ్యుయేట్ లో ఒక పాఠం కింద పెట్టారు. అలాగే రామ్ సేతు నిర్మాణంలో ఉన్న గొప్పదనాన్ని కూడా పిల్లలకు పాఠాలుగా చెప్పాలని ఆదేశించారు. ప్రతీ కాలేజ్ లోనూ రామ్ చరిత్ మానస్ ను, యోగాలను తప్పనిసరి చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇవి స్టూడెంట్ డివలప్ మెంట్ లో చాలా ఉపయోగపడతాయని మోహన్ యాదవ్ భావించారు. యాదవ్ రాజకీయ నాయకుడు కాకముందు 1982లో ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం ఏబీవీపీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన ఏబీవీపీలో చేరి.. మాధవ్ విజ్ఞాన్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ కో-సెక్రటరీగా ఎన్నికయ్యారు. దీని తరువాత, ఏబీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఆ తర్వాత బీజేపీలో చేరి 2004లో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఏబీవీపీ నేషనల్ పెక్రటరీగా కూడా పని చేశారు. ఆ తరువాత ఆర్ఎస్ఎస్ లో యాక్టివ్ మెంబర్ అయ్యారు. ఆ టైమ్ లో మధ్యప్రదేశ్ డెవలప్ మెంట్ కు సంబంధించిన విషయాల్లో మోహన్ చురుగ్గా పాల్గొనేవారు. అదే ఆయనకు బీజేపీ పార్టీ టికెట్ వచ్చేలా చేసింది.

### మిజోరాం సీఎంగా లాల్దు హెూమా



జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ నాయకుడు లాల్దుహెూమా మిజోరాం సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు మాజీ ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి లాల్దుహెూమా జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ రాష్ట్రంలోని 40 అసెంబ్లీ స్థానాల్లో 27 స్థానాలను గెలుచుకుంది. మిజోరం గవర్నర్ హరి బాబు కంభంపాటి శుక్రవారం, డిసెంబర్ 8, 2023న శ్రీ లాల్దుహెూమ ప్రమాణం మరియు గోప్యత ప్రమాణం చేయించారు.


74 ఏండ్ల వయసున్న లాల్దుహెూమా.. ఐపీఎస్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. గోవా, ఢిల్లీలో ఆయన ఐపీఎస్‌గా పని చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సెక్యూరిటీ ఇంచార్జి ఆఫీసర్‌గా కూడా పని చేశారు. అదే సమయంలో రాజకీయాలకు ఆకర్షితుడైన లాల్దుహెూమా తన ఐపీఎస్ పదవికి రాజీనామా చేశారు. రాజకీయాల్లోకి వచ్చి 1984లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అంతర్గత విభేదాలు కాంగ్రెస్ పార్టీ నుండి త్రోసివేయబడిన తరువాత, అతను మిజోరం అనే కొత్త రాజకీయ సంస్థను ప్రారంభించాడు. కాంగ్రెస్ ఫర్ పీస్ 1980ల తరువాతి భాగంలో మిజో నేషనల్ యూనియన్‌గా పేరు మార్చబడింది, ఇది తరువాత బ్రిగ్ సైలో నేతృత్వంలోని పీపుల్స్ కాన్ఫరెన్స్ తో కలిసి డెమోక్రటిక్ పార్టీ గా ఏర్పడింది.

2019లో రాజకీయ పార్టీగా రిజిస్టర్ అయిన జెడ్‌పిఎం 2018 ఎన్నికలలో 8 నుండి దాని సంఖ్యను పెంచుకుని, 27 స్థానాలను కైవసం చేసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. మాజీఐపిఎస్ అధికారి ఫిబ్రవరి 22, 1949న తూర్పు మిజోరాం'లోని చంఫై జిల్లాలోని టువల్‌పుయ్ అనే చిన్న గ్రామంలో జన్మించారు. అతను చంపైలోని జలిఎంహైస్కూల్ నుండి హైస్కూల్‌లో పట్టభద్రుడయ్యాడు, అదే ఔట్‌గోయింగ్ జోరమ్‌తంగా చదువుకున్నాడు.అతను మొదటి మిజోరాం చుగ్గా వ్యక్తిగత సహాయకుడిగా పని చేస్తున్నప్పుడు గ్రాడ్యుయేషన్ తర్వాత, లాల్దుహెూమ విరుచుకుపడింది. యుపిఎస్‌సి పరీక్షలు మరియు 1976లో ఐపిఎస్ లో చేరారు. ఇందిరాగాంధీ భద్రతలో భాగంగా ఉండగా, 1966 నుండి తిరుగుబాటు కారణంగా మిజోరాం శాంతి కోసం తహతహలాడుతున్నప్పుడు లల్దుహెూమ తన %ఖూా% ఉద్యోగాన్ని వదులుకుని రాజకీయాల్లోకి ప్రవేశించాడు. లాల్దుహెూమ తాను రాజకీయాల్లోకి ప్రవేశించినట్లు పేర్కొంది. ఇందిరా గాంధీ ఆదేశానుసారం, మరియు భారత ప్రభుత్వం మధ్య శాంతిని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు మరియు మిజో నేషనల్ ఫ్రంట్ (%వీచీఖీ%)ని నిషేధించారు. తరువాతి సందేశాన్ని టేప్ రికార్డర్ ద్వారా రికార్డ్ చేయండి. ఈ టేప్ రికార్డ్ ద్వారా, మిజోరంలో శాంతి నెలకొనేందుకు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని లాల్‌దేంగా మిజోరాం ప్రజలను కోరారు. 1984 ఎన్నికలలో మిజోరంలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం దీనికి కారణమని చెప్పవచ్చు. అతను కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత, 1984లో లాల్దుహెూమ లోక్‌సభకు పోటీ లేకుండా ఎన్నికయ్యారు, ఆ తర్వాత 1988లో ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హుడయ్యాడు. అనర్హత వేటు పడిన మొదటి ఎంపీ. అతను పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ విప్'కు వ్యతిరేకంగా ఓటు వేశారు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి రోహిత్ శర్మ?







హైదరాబాద్ : ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో కెప్టెన్‌ను మారుస్తూ ముంబయి ఇండియన్స్ తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయమైంది. సోషల్ మీడియా వేదికగా ఈ వ్యవహారంపై దుమారం రేగుతోంది. రోహిత్ శర్మను తప్పిస్తూ హార్దిక్ పాండ్యాను నూతన సారథిగా ముంబయి ఇండియన్స్ ప్రకటించడాన్ని ఆ జట్టు అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ ఫ్యాన్స్ భావోద్వేగంగా స్పందిస్తున్నారు. కొందరు సోషల్ మీడియా వేదికగా ముంబయి ఇండియన్స్ పేజీలను అన్‌ఫాలో చేస్తుంటే, మరికొందరు ఆ జట్టు జెర్సీ, క్యాప్‌లు తగులబెట్టి నిరసన తెలుపుతున్నారు. ఇంకొందరు ముంబయి ఇండియన్స్ నుంచి రోహిత్ శర్మ తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మధ్యలో తెలుగు రాష్ట్రాలకు చెందిన రోహిత్ అభిమానులు కొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చారు. వెంటనే రోహిత్ శర్మ ముంబయి ఇండియన్స్‌ను వీడి సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి వచ్చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరంభంలో రోహిత్ శర్మ హైదరాబాద్‌కు చెందిన డెక్కన్ చార్జర్స్ జట్టుతోనే ఆడాడని, 2009లో టైటిల్ గెలవడంలో కూడా రోహిత్ శర్మ కీలక పాత్ర పోషించాడని వారు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారత కెప్టెన్ అవసరం ఉందని, రోహిత్ జట్టులోకి వస్తే తిరుగు ఉండదని వారు పోస్టులు పెడుతున్నారు. ఈ నెల 19న ఐపీఎల్ 2024 వేలం తరువాత కూడా ట్రేడింగ్‌కు అవకాశం ఉందనివారు గుర్తు చేస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ సైతం రోహిత్ శర్మతో సంప్రదింపులు జరపాలని వారు కోరుతున్నారు. 19న జరిగే మినీ వేలం మరునాటి నుంచి మళ్లీ ఓపెన్ కానున్నది.

### దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత జట్టుకు షాక్

# ఇద్దరు ప్లేయర్లు ఔట్






**● భారత్, సౌతాఫ్రికా మధ్య సిరీస్ ● టెస్ట్ సిరీస్ నుంచి షమీ ఔట్ ● వన్డే సిరీస్ నుంచి చాహర్ ఔట్ ● వన్డే సిరీస్ నుంచి కోచ్ ద్రావిడ్‌కు విశ్రాంతి ● సితాన్షు కోటక్‌కు బాధ్యతలు**

ముంబయి : దక్షిణాఫ్రికాతో వన్డే, టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియాకు షాక్ తగలింది. వన్డే జట్టులో సభ్యుడిగా ఉన్న దీపక్ చాహర్, టెస్ట్ జట్టులోని సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ ఈ సిరీస్‌లకు దూరమయ్యారు. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ఫ్యామిలీ మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా దీపక్ చాహర్‌తాను అందుబాటులో ఉండడం లేదని బీసీసీఐకి వెల్లడించాడు. దీనితో భారత సెలక్షన్ కమిటీ.. అతని స్థానంలో ఆకాశ్ దీప్‌ను జట్టులోకి ఎంపిక చేసింది.

కాగా, ఇటీవలే దీపక్ చాహర్ తండ్రి లోకేంద్ర సింగ్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. ప్రస్తుతం ఉత్తర్ ప్రదేశ్‌లోని అలీగఢ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆస్ట్రేలియాతో సిరీస్ సందర్భంగా ఐదవ మ్యాచ్ ఆడకుండానే ఆసుపత్రికి వెళ్లిపోయాడు దీపక్ చాహర్. అయితే, ఆయన ఆరోగ్యం ఇంకా కుదుటపడకపోవడంతో చాహర్ ఆసుపత్రిలో ఆయనను చూసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందుకే అతను దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరమైనట్లు సమాచారం. ఇక మహమ్మద్ షమీని టెస్ట్ జట్టుకు ఎంపిక చేసినప్పుడే అతని ఫిట్‌నెస్ గురించి భారత సెలక్షన్ కమిటీ ప్రస్తావించింది. అయితే, తాజాగా నిర్వహించిన పరీక్షల్లో అతను మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించలేదని, అందుకే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యాడని బీసీసీఐ తెలిపింది.

అయితే, షమీ రీప్లేస్‌మెంట్‌ను మాత్రం ప్రకటించలేదు. కాగా, ఈ పర్యటనలో టీ20 సిరీస్‌కు ప్రధాన కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రావిడ్‌కు వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. ద్రావిడ్ స్థానంలో సౌరాష్ట్ర మాజీ ఆటగాడు సితాన్షు కోటక్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. అలాగే, వన్డే సిరీస్‌లో అజయ్ రాత్ర, రాజిబ్ దత్తా ఫీల్డింగ్, బౌలింగ్ కోచ్‌లుగా వ్యవహరించనున్నారు. వారందరూ బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ సిబ్బంది. ఈసారి వారికి టీమిండియా కోచింగ్ బాధ్యతలు అప్పగించారు. అయితే, ఆశ్చర్యం కలిగించే అంశం ఏమిటంటే, ఇటీవలి కాలంలో హెడ్ కోచ్ ద్రావిడ్‌కు విశ్రాంతి ఇచ్చిన ప్రతిసారి క్రికెట్ దిగ్గజం వీవీఎస్ లక్ష్మణ్‌ను జట్టు కోచ్ గా నియమించిన బీసీసీఐ. ఈసారి కొత్తవాళ్లకు అవకాశం ఇవ్వడం. ఇక దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆదివారం (17) నుంచి ప్రారంభం కానున్నది. తొలి వన్డే జోహన్నెస్‌బర్గ్ వేదికగా జరగనున్నది. ఈ మ్యాచ్ తరువాత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ టెస్ట్ జట్టుతో కలుస్తాడని బీసీసీఐ తెలిపింది. రెండవ, మూడవ వన్డే మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని తెలిపింది. టెస్ట్ సిరీస్‌కు సన్నద్ధమవుతాడని బీసీసీఐ వెల్లడించింది. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, బౌలింగ్ కౌచ్ పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ దిలీప్ సైతం టెస్ట్ జట్టుతో ఉంటారని బీసీసీఐ తెలిపింది. టెస్ట్ సిరీస్ నేపథ్యంలో ప్రాక్టీస్ మ్యాచ్‌లకు సమయం కేటాయించేందుకు వన్డే సిరీస్‌కు వారంతా దూరమవుతారని బోర్డు తెలిపింది. ఇండియా-ఏ కోచింగ్ స్టాఫ్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో తలపడబోయే భారత జట్టుకు సహాయ సహకారాలు అందిస్తారని బీసీసీఐ వివరించింది. ఇక వన్డే సిరీస్‌లో భాగంగా 17న తొలి వన్డే మ్యాచ్, 19న రెండవ వన్డే మ్యాచ్, 21న మూడవ వన్డే మ్యాచ్ జరగనున్నాయి. టెస్ట్ సిరీస్ 26న ప్రారంభం కానున్నది. టెస్ట్ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉన్నారు.

### హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ప్రకటించిన గంటలోనే

## ముంబయికు ఊహించని షాక్



ముంబయి : ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ముంబయి ఇండియన్స్ జట్టులో కీలక మార్పు జరిగింది. రోహిత్ శర్మ స్థానంలో టీమ్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా పేరును యాజమాన్యం ప్రకటించింది. అయితే, ఈ ప్రకటన వెలువడిన గంట వ్యవధిలోనే ముంబయి ఇండియన్స్‌కు ఊహించని షాక్ తగిలింది. టీమ్ అఫీషియల్ ఎక్స్ పేజీని గంట లోపే 4 లక్షల మంది అన్‌ఫాలో చేశారు. దీనితో గంటలోనే పెద్ద సంఖ్యలో ఫాలోయర్లను టీమ్ కోల్పోయింది. ఏకంగా ఐదు ఐపీఎల్ టైటిల్స్‌ను అందించిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి పక్కన పెట్టడాన్ని ముంబయి ఫ్యాన్స్ కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని ఈ పరిణామం తెలియజేస్తోంది. కాగా, రోహిత్ శర్మ 2013 నుంచి ఈ ఏడాది సీజన్ 2023 వరకు ముంబయి ఇండియన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. రికార్డు స్థాయిలో ఐదు సార్లు టైటిళ్లు గెలిపించాడు. కాగా, రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యాను శుక్రవారం సాయంత్రం ముంబయి ఇండియన్స్ ప్రకటించింది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేందుకు కట్టుబడి ఉన్నామని వివరణ ఇచ్చింది. సచిన్ టెండూల్కర్ నుంచి హర్భజన్ వరకు, రికీ పాంటింగ్ నుంచి రోహిత్ వరకు అసాధారణమైన నాయకత్వాన్ని అందించారని కొనియాడింది. కాగా, ముంబయి ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన హార్ధిక్ పాండ్యా గత రెండు సీజన్లలో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. తిరిగి వచ్చే సీజన్‌లో ముంబయికి ఆడబోతున్నాడు.

### భవిష్యత్ దృష్ట్యానే

## ముంబయి నిర్ణయాలు



**● కెప్టెన్సీ మార్పు కూడా అందులో భాగమే**
**● రోహిత్ శర్మను తప్పించిందీ అందుకే**
**● ముంబయి ఇండియన్స్ హెడ్ కోచ్ జయవర్ధనే**

ముంబయి : ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో తమ అభిమానులకు ముంబయి ఇండియన్స్ వరుస షాక్‌లు ఇస్తోంది. ఇప్పటికే గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను క్యాష్ ట్రేడింగ్ ద్వారా జట్టులోకి తెచ్చుకున్న ముంబయి ఇండియన్స్ తాజాగా టీమ్ సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించింది. ఐదు సార్లు చాంపియన్‌గా నిలబెట్టిన రోహిత్ శర్మ కెప్టెన్సీపై వేటు వేసి హార్దిక్ పాండ్యాను నూతన సారథిగా ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ముంబయి ఇండియన్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. హార్దిక్ పాండ్యాను ముంబయి ఇండియన్స్ భవిష్యత్తు కోసమే తీసుకున్నారని, టీమ్ సారథ్య బాధ్యతలను అతనికే ఇస్తారని అభిమానులతో పాటు క్రికెట్ విశ్లేషకులు ముందే పసిగట్టారు. కానీ ఈ మార్పు ఇంత త్వరగా ఉంటుందని ఊహించలేకపోయారు. కనీసం అప్‌కమింగ్ సీజన్‌లోనైనా రోహిత్ శర్మ జట్టును నడిపిస్తాడని భావించారు. కానీ ముంబయి ఇండియన్స్ సారథిగా రోహిత్ శర్మను తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. దాంతో ముంబయి ఇండియన్స్‌లో ఒక శకం ముగిసింది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని ముంబయి ఇండియన్స్ గ్లోబల్ హెడ్ మహేళా జయవర్ధనే తెలిపాడు. 'భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే ముంబయి ఇండియన్స్ నిర్ణయాలు తీసుకుంటోంది. కెప్టెన్సీ మార్పు కూడా అందులో భాగమే. రోహిత్ శర్మతో పాటు గతంలో సచిన్ టెండూల్కర్, హర్భజన్ సింగ్, రికీ పాంటింగ్ ముంబయి ఇండియన్స్‌ను అద్భుతంగా నడిపించడంతో పాటు ముందు చూపుతోనూ వ్యవహరించారు. వచ్చే సీజన్ నుంచి హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ చేపడతాడు. రోహిత్ శర్మ నాయకత్వంలో ముంబయి జట్టు అత్యుత్తమ ఫలితాలు సాధించింది. అతని సారథ్య పటిమకు మా అభినందనలు. ఐపీఎల్‌లో అత్యుత్తమ కెప్టెన్లలో ఒకడైన రోహిత్ శర్మ అనుభవం మైదానంలోనూ, ఆఫ్ ఫీల్డ్‌లోనూ జట్టుకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం' అని జయవర్ధనే చెప్పుకొచ్చాడు. అనూహ్యంగా ముంబయి ఇండియన్స్ సారథ్య బాధ్యతలు అందుకున్న రోహిత్ శర్మ జట్టుకు తొలి టైటిల్ అందించడంతో పాటు మొత్తం ఐదు సార్లు చాంపియన్‌గా నిలబెటా ్టడు. 2013లో తొలి ఆరు మ్యాచ్‌లలో ముంబయికి సారథిగా వ్యవహరించిన రికీ పాంటింగ్ అనూహ్యంగా తప్పుకోవడంతో ఏడవ మ్యాచ్ నుంచి రోహిత్ జట్టును నడిపించాడు. అదే సీజన్‌లో ముంబయికి తొలి టైటిల్ అందించాడు. ఆ తరువాత 2015, 2017, 2019, 2020 సీజన్లలో ముంబయిని చాంపియన్‌గా నిలబెట్టాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీలో ముంబయి ఇండియన్స్ 158 మ్యాచ్‌లలో 87 విజయాలతో పాటు 67 పరాజయాలు నమోదు చేసింది. నాలుగు మ్యాచ్‌ల ఫలితం తేలలేదు. 2021, 2022లో ముంబయి దారుణంగా విఫలం కాగా, ఐపీఎల్ 2023 సీజన్‌లో మాత్రం ప్లే ఆఫ్స్ చేరింది.

## సూర్యకుమార్ గుండె బద్దలైంది



**● ఎమోజీ షేర్ చేసిన స్కై ● అంతగా ఏమి బాధించింది? ● హార్ట్ బ్రేక్ ఎమోజీ షేర్ చేసిన సూర్యకుమార్ యాదవ్ ● లవ్ అఫైర్ ఏవన్నా ఉందా? బ్రేకప్ అయిందా? ● స్కై పెట్టిన ఎమోజీకి అర్థం ఏమిటి?**

జోహన్నెస్‌బర్గ్ : సూర్యకుమార్ యాదవ్ సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఎమోజీ చర్చనీయంగా మారింది. హార్ట్ బ్రేకింగ్ ఎమోజీని స్కై షేర్ చేశాడు. అంతగా అతనిని బాధించిన అంశం ఏమిటి ? లవ్ అఫైర్ ఏమీ లేదుగా. మరి ఇంకేమిటని నెటిజన్లు ఆరా తీస్తున్నారు. రోహిత్ శర్మను సారథ్య బాధ్యతల నుంచి తప్పిస్తూ ముంబయి ఇండియన్స్ నిర్ణయం తీసుకున్న సంగతి విదితమే. ఈ నిర్ణయంపై రోహిత్ ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జట్టుకు ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందజేసిన కెప్టెన్‌కు ఇదేనా మీరు ఇచ్చే మర్యాద అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించడంపైనే సూర్యకుమార్ ఎమోజీ పోస్టు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న సూర్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. అతను హార్ట్ బ్రేక్ ఎమోజీని షేర్ చేశాడు. మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ చేసిన ఆ పోస్టు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ముంబయి ఇండియన్స్ ఫ్రాంఛైజీ తీసుకున్న నిర్ణయం నచ్చకే సూర్య ఆ పోస్టు చేశాడని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఎటువంటి కామెంట్స్, హ్యాష్ ట్యాగ్ లేకుండా తన మనసులోని మాటను ఒక్క ఎమోజీ రూపంలో పంచుకున్నాడని పేర్కొంటున్నారు. ముంబయి ఇండియన్స్ జట్టులో సూర్యకుమార్ యాదవ్ స్టార్ ప్లేయర్‌గా ఉన్న సంగతి విదితమే. కాగా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో చేసిన ప్రదర్శన ఆధారంగా భారత జట్టులో చోటు సంపాదించిన ఆటగాళ్లలో సూర్య ఒకడు. తొలుత ముంబయి తరఫున ఐపీఎల్‌లో డెబ్యూ చేసిన ఈ ప్లేయర్ 2014లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఆడాడు. మళ్లీ 2018లో జరిగిన వేలంలో ముంబయి ఇండియన్స్ జట్టు సూర్యను కొనుగోలు చేసింది. అప్పటి నుంచి రోహిత్ శర్మ సారథ్యంలోనే సూర్యకుమార్ ప్రతిభావంతమైన ఆటగాడిగా ఎదిగాడు. ముంబయి ఇండియన్స్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. తనదైన షాట్‌లతో చెలరేగి సెలక్టర్ల కంట పడ్డాడు. తొలుత టీ20 జట్టులో చోటు సంపాదించి.. నమ్మదగిన ప్లేయర్‌గా మారిపోయాడు. ఇటీవల ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాలతో టీ20 సిరీస్‌లలో టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించాడు. తన కెరీర్ ఈ రేంజ్‌లో ఉండేందుకు రోహిత్ శర్మే కారణమని, అందుకే అతనిని కెప్టెన్సీ నుంచి తప్పించడం నచ్చలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కెప్టెన్సీ బాధ్యతలను తనకు కాకుండా, హార్దిక్ పాండ్యాకు ఇవ్వడం ఏమిటనే బాధ కూడా ఉండవచ్చని మరి కొంత మంది కామెంట్లు చేస్తున్నారు. 'నువ్ పెట్టిన పోస్టుకు అర్థం ఏమిటి భాయ్' అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. ప్రస్తుతం టీమిండియా టీ20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్న సూర్య రోహిత్ తరువాత ముంబయి ఇండియన్స్ సారథ్య పగ్గాలు సైతం దక్కించుకోవాలని ఆశ పడినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హార్దిక్ పాండ్యాను ముంబయి కెప్టెన్‌గా ప్రకటించడంతో హర్ట్ అయ్యాడని తెలుస్తోంది. ఇక జస్‌ప్రీత్ బుమ్రా సైతం ఇదే ఫీలింగ్‌తో ఉన్నాడని సమాచారం. గత సీజన్‌లలో మాదిరిగా ఈ సారి ముంబయి జట్టు ప్రదర్శన ఉండబోదంటూ శాపాలు పెడుతున్నారు రోహిత్ ఫ్యాన్స్. ఇక టెస్ట్ సిరీస్ కోసం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సౌతాఫ్రికా బయలుదేరాడు. అయితే, ముంబయి కెప్టెన్సీ మార్పుపై అతను స్పందించలేదు. రోహిత్ శర్మను సంప్రదించే కెప్టెన్సీ మార్పు నిర్ణయం జరిగిందా? అందుకు అతను అంగీకరించాడా? అనేది తేలవలసి ఉంది. తాజా నిర్ణయంతో ఐపీఎల్ 2024 సీజన్‌లో రోహిత్ శర్మ ఒక ప్లేయర్‌గా మాత్రమే కనిపించనున్నాడు.

## ఇంగ్లండ్‌ను మూడు రోజుల్లోనే మట్టి కరిపించిన భారత మహిళల జట్టు




ముంబయి : నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 347 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌పై ఘన విజయం సాధించింది. సొంత గడ్డపై అన్ని రంగాల్లో ఆధిపత్యం కనబరచిన భారత అమ్మాయిల బృందం ఇంగ్లండ్‌ను మూడు రోజులలోనే మట్టి కరిపించింది. ఈ టెస్ట్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో 428 పరుగుల భారీ స్కోరు సాధించింది. శుభా సతీశ్ (69), జెమీమా రోడ్రిగ్స్ (68), యస్తికా భాటియా (66), దీప్తి శర్మ (67) అర్ధ సెంచరీలు నమోదు చేశారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 49, స్నేహ్ రాణా 30 పరుగులతో రాణించారు. అనంతరం ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 136 పరుగుల స్కోర్‌కే కుప్పకూలింది. పార్ట్ టైమ్ స్పిన్నర్ దీప్తి శర్మ 5 వికెట్లతో ఇంగ్లండ్ పని బట్టింది. ఆ తరువాత రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత మహిళల జట్టు 6 వికెట్లకు 186 పరుగుల స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. తద్వారా ఇంగ్లండ్ ముందు 479 పరుగుల భారీ టార్గెట్‌ను ఉంచింది. అయితే, రెండవ ఇన్నింగ్స్‌లోనూ ఇంగ్లండ్ మహిళలు చేతులు ఎత్తేశారు. వారు ఈసారి 131 పరుగుల స్కోర్‌కే ఆలౌట్ అయ్యారు. దీప్తి శర్మ మరొక సారి సత్తా చాటి 4 వికెట్లు తీయగా, పేసర్ పూజా వస్త్రాకర్ 3, రాజేశ్వరి గైక్వాడ్ 2 వికెట్లు, రేణుకా సింగ్ 1 వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ జట్టులో కెప్టెన్ హీదర్ నైట్ అత్యధికంగా 21 పరుగులు చేసింది.

# హనీమూన్ ఎక్స్‌ప్రెస్

## పోస్టర్‌ను లాంఛ్ చేసిన నాగార్జున



ఎన్ ఆర్ ఐ ఎంటర్టైన్మెంట్స్ యు ఎస్ ఎ సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్‌టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం హనీమూన్ ఎక్స్‌ప్రెస్. తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కె కె ఆర్ మరియు బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీని నిర్మిం చారు. బిగ్ బాస్ సెట్ లో ప్రత్యేకమైన కింగ్ రూమ్ లో 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' చిత్రం మొదటి పోస్టర్ ను కింగ్ నాగార్జునగారు విడుదల చేసారు. అనం తరం అక్కినేని నాగార్జున మాట్లాడుతూ దర్శకుడు బాల నాకు సుపరిచితుడు. అన్నపూర్ణ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌కి డీన్‌గా వ్యవహరించి, హాలీవుడ్ సినీ నిర్మాణ పరిజ్ఞానాన్ని మా విద్యార్థులకు పంచి ఇచ్చారు. అంతేకాక, మా విద్యార్థులకు, అధ్యాపకులకు 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' చిత్రంలో అవకాశాలు ఇచ్చాడు. ఈ చిత్ర కథ వినోదాత్మకంగా సమాజానికి చక్కని సందేశం కలిగి ఉంది. కళ్యాణి మాలిక్‌గారి పాటలు అద్భుతంగా రొమాంటిక్ గా వచ్చాయి. ఈ చిత్రం తప్పకుండా విజయం సాదించాలి అని కోరుకు న్నారు. దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ నేను లాస్ ఏంజెల్స్ లో ఉంటూ ఎన్నో హాలీవుడ్ చిత్రాలకి పని చేశాను కానీ తెలుగు సినిమా చేయాలి అనేది నా కల. శ్రీమతి అక్కినేని అమల గారి ప్రోద్భలంతో ఇండియా తిరిగి వచ్చి అమల గారు మరియు నాగార్జునగారి ప్రోత్సాహంతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేశాను. నాకు ఎప్పుడు సపోర్ట్‌గా ఉంటూ నన్ను ప్రోత్సహిస్తూ నా చిత్రం యొక్క మొదటి పోస్టర్ ను విడుదల చేసిన కింగ్ నాగార్జున గారికి నా కృతజ్ఞతలు .


# సలార్ ఫస్ట్ టికెట్‌ను కొనుగోలు చేసిన దర్శకధీరుడు




రెబల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ సలార్– సీజ్ ఫైర్ విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిం చిన ఈ చిత్రం డొమస్టిక్, ఓవర్సీస్ ప్రాంతాలలో గ్రౌండ్ బ్రేకింగ్ కలెక్షన్లు సాధించడానికి సిద్ధంగా వుంది. ప్రభాస్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ బాహుబలిని అందించిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సలార్ ఫస్ట్ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. నైజాంలో సినిమాను విడుదల చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఫోటోను షేర్ చేస్తూ...ప్రైడ్ అఫ్ ఇండియన్ సినిమా. ఎస్ఎస్ రాజమౌళి నైజంలో ఇండియన్ బిగ్గెస్ట్ యాక్షన్ ఫిల్మ్ సలార్ ఫస్ట్ టిక్కెట్‌ను టీమ్, నిర్మాత నవీన్ యెర్నేని నుండి కొనుగోలు చేసారు. బుకింగ్లు భారీ వేడుకలతో అతి త్వరలో గ్రాండ్‌గా ఓపెన్ అవు తాయి అని తెలియజేశారు. మేకర్స్ షేర్ చేసిన ఫోటోలో రాజమౌళితో పాటు ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రశాంత్ నీల్, మైత్రీ నవీన్ యెర్నేని, హోంబలే ఫిలిమ్స్ విజయ్ కిరంగ దూర్ వున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నైజాం అంతటా రికార్డ్ స్థాయి సెంటర్లలో సలార్ రిలీజ్ చేస్తున్నారు.

# తెలుగు, తమిళ్ ద్విభాషా చిత్రం టైటిల్ ఇంద్ర

వసంత్ రవి హీరోగా జేఎస్ఎం పిక్చర్స్, ఎంపరర్ ఎంటర్‌టైన్మెంట్ సంయుక్తంగా నిర్మిసున్న తెలుగు, తమిళ్ ద్విభాషా చిత్రానికి 'ఇంద్ర' అనే టైటిల్ ని ఖరారు చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని జెఎస్ఎమ్ పిక్చర్స్ ఏఆర్ జాఫర్ సాదిక్, ఎంపరర్ ఎంటర్‌టైన్మెంట్ ఇర్ఫాన్ మాలిక్‌తో కలిసి నిర్మిస్తున్నారు. నయనతార నటించిన ఐరా, మద్రాస్ టాకీస్ ప్రొడక్షన్ నవరస చిత్రాలలో పనిచేసిన శబరీష్ నందా ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. మెహ్రీన్ పిర్జాదా కథానాయికగా నటిస్తోంది. వీరితో పాటు అనికా సురేంద్రన్, సునీల్, కళ్యాణ్ మాస్టర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. టీం విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది.




# గూఢచారి2 చాలా మ్యాసివ్ మూవీ: అడివి శేష్



యంగ్ డైనమిక్ హీరో అడివి శేష్ వైవిధ్యమైన చిత్రాలతో వరుసు బ్లాక్ బస్టర్ విజయాల్ని అందుకుంటూ పాన్ ఇండియా ఫేం సంపాదించుకున్నారు. హిట్ 2, మేజర్ లాంటి సెన్సేషనల్ హిట్స్ తర్వాత ప్రస్తుతం గూఢచారి2, అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న లాంటి మరో రెండు బిగ్గెస్ట్ పాన్ ఇండియా చిత్రాలతో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతున్నారు. అడివిశేష్ పుట్టినరోజు. ఈ సందర్భంగా విలేకర్లతో ముచ్చటించారు అడివి శేష్. ఆ విశేషాలివి.. 2023 మొత్తం ప్రిపరేషన్ లోనే గడిచింది. గూఢచారి 2 తో పాటు నేను, శ్రుతి హాసన్ కలిసి చేస్తున్న సినిమాకి రైటింగ్, ప్రిపరేషన్ ఇలా చాలా వర్క్ చేశాం. అలాంటి పట్టింపు ఏమీ లేదండి. పేస్ బౌలర్స్ అందరికీ ఒకే స్పీడ్ వుండదు కదా(నవ్వుతూ) ప్రతి మనిషి వాళ్ళకి వాళ్ళ స్పీడ్ వుంటుంది. చేసింది బావుండాలి. అదే ముఖ్యం. అయితే మేజర్, హిట్ 2 బ్యాక్ టు బ్యాక్ వచ్చినట్లు నెక్స్ట ఇయర్ ఇప్పుడు చేస్తున్న రెండు సినిమాలు బ్యాక్ టు బ్యాక్ వస్తాయి. జర్నీ ఎక్కడివరకూ వచ్చిందనే దాని కంటే ఆ జర్నీని ఎంత ఆనందిస్తున్నామనేది ముఖ్యం. చాలా కాలం ఇది చేయాలి, అది చేయాలనే పరుగులోనే ఉండిపోయాను. దీంతో జ్ఞాపకాలు ఉండేవి కాదు. దేనిని ఆస్వాదించే సమయం వుండేది కాదు. ఇప్పుడు అనుభూతి చెందాలని కోరుకుంటున్నాను. అందుకే దేనిపై ఎక్కువ ఒత్తిడి తీసుకోను. అది సినిమా సబ్జెక్ట్ బట్టి వుంటుంది. జి2 చాలా మ్యాసీవ్ ఫిల్మ్. ఐదు దేశాల్లో జరిగే కథ. ఆ స్కేల్ స్పాన్ కి హిందీ ఆడియన్స్ ఖచ్చితంగా నచ్చుతుందని నమ్మకం వుంది. శ్రుతి హాసన్ తో చేస్తున్న సినిమా ప్రోపర్ గా హిందీ, తెలుగు.. రెండు భాషల్లో సెపరేట్ గా షూట్ చేస్తున్నాం. కల్చర్ ప్రకారం ప్రతి సీన్ ట్రీట్మెంట్ కూడా డిఫరెంట్ గా వుంటుంది. నటీనటీనటుల ఎంపికలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. తెలుగు, హిందీ .. రెండు భాషలపై పట్టువున్న నటులని ఎంపిక చేశాం.

# మాయవన్ లో నీల్ నితిన్ ముఖేష్

హీరో సందీప్ కిషన్, క్రియేటివ్ డైరెక్టర్ సివి కుమార్ వారి కాంబినేషన్లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్టెడ్/మాయవన్లో తర్వాత రెండవ భాగం కోసం రెండవసారి చేతులు కలిపారు. 'మాయవన్' అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ సీక్వెల్ ను ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈ చిత్రాన్ని అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పిస్తోంది. రాంబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, సాహో ఫేమ్ నీల్ నితిన్ ముఖేష్ను కీలక పాత్రలో నటిస్తున్నారని మేకర్స్ కొత్త అప్డేట్ను అందించారు. సందీప్ కిషన్, నీల్ ఇద్దరూ ఈ సినిమాలో యాక్షన్-ప్యాక్డ్ పాత్రలను పోషించడానికి కొత్తగా మేక్ఓవర్ అవుతున్నారు. నీల్ తన పాత్ర కోసం తన డిక్షన్పై వర్క్ చేస్తున్నారు. బరువు కూడా తగ్గుతారు. మాయావన్లో సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. పలు ఓటీటీ సిరీస్లలో నటించిన ఆకాంక్ష మాయావన్తో వెండితెర ఎంట్రీ ఇస్తోంది.



# శృతిహాసన్ గ్రిప్పింగ్ క్యారెక్టర్ పోస్టర్ ఫస్ట్ లుక్ ను షేర్ చేసిన అడివిశేష్

వరుస హిట్లతో పాన్ ఇండియా ఫేమ్ సంపాదించిన అడివి శేష్, తన అప్ కమింగ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా కోసం హీరోయిన్ శ్రుతి హాసన్తో జతకట్టనున్నారు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కనున్న ఈ గ్రాండ్ ప్రాజెక్ట్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, అమెరికాలో పుట్టి పెరిగిన షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఒక్కో పోస్టర్తో క్యూరియాసిటీ మరింతగా పెరుగుతోంది! ఈ చిత్రం నుండి శృఎతి హాసన్ ఫస్ట్ గ్లింప్స్ శనివారం విడుదల చేశారు. ఈ గ్లింప్స్ సినిమా డైనమిక్ ప్రపంచంలోకి స్నీక్ పీక్ను అందిస్తోంది. శృఎతి హాసన్ స్వయంగా పరిచయం చేసిన అడివి శేష్ క్యారెక్టర్ పోస్టర్ తర్వాత ఈ కొత్త పోస్టర్ మూవీ రెండవ విజువల్ ఎస్సెట్. ఈ తాజా పోస్టర్లో, శ్రుతి హాసన్ తన కళ్ళలో కోపం, ఆవేశాన్ని వ్యక్తం చేస్తూ, ఇంటెన్స్ ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకర్షిస్తుంది. ఈ సినిమా టైటిల్ను డిసెంబర్ 18న అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు. అడివి శేష్ తన ఇన్స్టాగ్రామ్ పేజీలో శ్రుతి హాసన్ పోస్టర్ ని పంచుకున్నారు. ఆమె కళ్లలో కోపాన్ని చూడండి. టైటిల్, ఫస్ట్ లుక్ డిసెంబర్ 18న విడుదల.



# డిసెంబర్ 29న ఉమాపతి ట్రైలర్



గ్రామీణ ప్రేమ కథా చిత్రాలకు ఆడియెన్స్ సపోర్ట్ ఎల్లప్పుడూ ఉంటుంది. ఇప్పుడు అలాంటి ఓ కథతో ఉమాపతి అనే చిత్రం రాబోతోంది. ఈ సినిమాలో అనురాగ్ హీరోగా నటిస్తుండగా.. చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికా గోర్ హీరోయిన్ గా నటిస్తోంది. క్రిషి క్రియేషన్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని కే.కోటేశ్వర రావు నిర్మిస్తుండగా.. సత్య ద్వారంపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలు, టీజర్ ఇలా అన్నీ కూడా పాజిటివ్ బజ్ను సొంతం చేసుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ను విడుదల చేశారు.

ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే అందమైన గ్రామీణ వాతావరణం, ఊర్లోని రకరకాల మనస్తత్వాలున్న మనషులు, అల్లరి చిల్లరగా తిరిగే హీరో.. రెండు ఊర్ల మధ్య ఏవో గొడవలు ఉన్నట్టు.. ఆ గొడవలే హీరో హీరోయిన్ల ప్రేమకు అడ్డంకిలా మారేట్టు చూపించిన సీన్లు బాగున్నాయి. ట్రైలర్లో సహజత్వం ఉట్టి పడుతోంది. విజువల్స్ ఎంతో నేచురల్గా ఉన్నాయి. ఆర్ఆర్ చక్కగా ఉంది. కుటుంబ సమేతంగా చూడదగ్గ వినోదాత్మకంగా చిత్రంగా తెరకెక్కించినట్టు ట్రైలర్ చూస్తే తెలుస్తోంది.

ఫిదా వంటి బ్లాక్ బస్టర్ మూవీకి పని చేసిన మ్యూజిక్ డైరెక్టర్ శక్తికాంత్ కార్తీక్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ సినిమాకు రాఘవేంద్ర కెమెరామెన్గా, గౌతమ్ రాజు, నానిలు ఎడిటర్లుగా పని చేశారు. వెంకట్ ఆరే ఆర్ట్ డిపార్ట్మెంట్ను, చంద్రబోస్, మూర్తి దేవగుప్తపు, భాస్కర భట్ల పాటల రచయితలుగా పని చేశారు. ఈ మూవీ డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# మాస్ మహారాజా కా క్లాస్ మహారాణి భాగ్యశ్రీ బోర్సే



మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ అప్ కమింగ్ సినిమాలోకి క్లాస్ మహారాణి వచ్చారు. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్పై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటుస్తోంది. ఈ చిత్రంతో భాగ్యశ్రీ బోర్సే టాలీవుడ్లోకి అడుగుపెడుతోంది. మేకర్స్ రిలీజ్ చేసిన క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్లో భాగ్యశ్రీ చాలా గ్లామరస్ గా వుంది. చీరలో చాలా క్లాసీగా, అందంగా కనిపిం చింది. హరీష్ శంకర్ హీరో యిన్స్ని అద్భుతంగా చూపి స్తారు. రవితేజ, భాగ్యశ్రీల క్లాస్, మాస్ కాంబినేషన్ ప్రేక్షకులని అలరించ బోతుంది. రవితేజ, హరీష్ శంకర్ ముచ్చటగా మూడోసారి కలిసి చేస్తున్న ఈ చి ( త ం ా ఎ అభిమానుల్లో, ట్రేడ్ లోనూ చాలా క్రేజ్ వుంది. ఈ చిత్రంలో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.